18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

ఆదివారం | 13 ఏప్రిల్ 2025 | పేజీలు 15


## అంగరంగ వైభవంగా..
# జోడులింగాల శ్రీ సంగమేశ్వర స్వామి రథోత్సవం

**ఎన్నడు లేని విధంగా రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన భక్త జన సందోహం**

**పటిష్టమైన భద్రత ఏర్పాటు నిర్వహించిన కూడేరు సిఐ రాజు**



కూడేరు మేజర్ న్యూస్: దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి గాంచిన జోడిలింగాల సంగమేశ్వరస్వామి రథోత్సవం శనివారం ఉదయం 11.5 నిమిషాలకు మడుగుతేరు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్నడు లేని విధంగా మహిళలు శివ భక్తులు రాష్ట్ర నలమూలలు నుండి రథోత్సవ కార్యక్రమానికి తరలివచ్చారు. దీనికి ముఖ్య కారణం నూతన రథం నిర్మాణం ప్రత్యేక ఆకర్షణగా నిలవడమే, ఈ నూతన రథంలో ప్రసన్న పార్వతి సమేతుడై సంగమేశ్వరుడు నూతన వధూవరులుగా ఆసీనులై, నూతన రథంలో బయల ుదేరడం కన్నుల పండువగా భక్తులకు దర్శనం ఇస్తూ ఆలయ ప్రాంగణం అంతా భక్తుల శివనామ స్మరణతో మారుమోగింది. శివ భక్తులందరు నూతన రథంలో పార్వతీ పరమేశులను చూసి పునీతులయ్యారు. ఈ రథోత్సవం లాగడానికి యువకులు, ప్రజలు, భక్తులు పోటీ పడ్డారు ఎందుకంటే పార్వతీ పరమేశ్వర రథన్ని లాగితే పాల్గొంటే మనిషి వారి

మిగతా 3లో

---

## సూపర్ స్పెషాలిటి
# రచ్చ రచ్చ..

### చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

### పోలీసుల రంగ ప్రవేశం

**శుక్రవారం ఆసుపత్రిలో నాటకీయ పరిణామం**

**పరిపాలన గాలికి వదిలేయడంతో ఇలాంటి పరిస్థితి దాపురించిందని తీవ్ర విమర్శలు**

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శుక్రవారం నాటకీయ పరిణామం చోటు చేసుకుంది. కంచె చేను మేస్తుంది అనడానికి ఈ వ్యవహారమే ప్రధాన కారణం అంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. గతంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ఉన్నతాధికారులు గా వ్యవహరించిన వారు అక్కడి సిబ్బం దిపై పూర్తి పట్టును కోల్పోవడంతో వారి ఇష్టానుసారమైన విధుల కారణంగా ప్రస్తుతం అదే తీరుతో వారు వ్యవహరి స్తున్న వైనం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్




శుక్రవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చెందిన ఓ ముఖ్య అధికారి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఆయన విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వారిని హెచ్చరించారు. దీంతో సమావేశం ముగిసిన తర్వాత ఆసుపత్రిలోని ఇతర విభాగాలను పరిశీలించేందుకు ఆయన వెళ్లిపోయారు. ఇక అక్కడి నుంచే ప్రధాన నాటకం ప్రారంభమైంది. ఎందుకు అక్కడి ఓ సిబ్బంది డయల్ 100 కు ఫిర్యాదు చేయడంతో పరిస్థితి పూర్తిగా చేయి దాటిపోయింది. దీంతో ఆ ఉన్నతాధికారి ఉక్కిరిబిక్కిరిగా వ్యవహరించారు. అసలు విషయాన్ని బయటకు చెప్పకుండా ఎలాంటి వ్యవహారం కొనసాగలేదని టు చప్పుడు కాకుండా వ్యవహారాన్ని చక్కదిద్దెందుకు కొంతమంది వ్యవహరించారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాటిని బలోపేతం చేస్తూ వ్యవహరించిన తీరు కూడా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆరోపణలు వచ్చిన సర్దుబాటు చేస్తూ వ్యవహరించిన ఉన్నతాధికారుల తీరు అక్కడి సిబ్బందికి పూర్తిస్థాయిలో కలిసి వచ్చింది. దీంతో అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది వారికి సరైన గుణపాఠం లభించిందంటూ బహిరంగంగానే విమర్శిస్తున్నారు. అక్కడి సిబ్బందిపై కనీసం పర్యవేక్షణ వారిపై ఎలాంటి అజమాయిషి లేకపోవడంతో దీనికి తోడు వారు వారి పట్ల వ్యవహరించిన అనేక అంశాలు నేపథ్యంలో ఇలాంటి దరిద్రమైన దౌర్భాగ్యమైన పరిస్థితికి ప్రధాన కారణం అంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు. సు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి దయనీయమైన పరిస్థితి కి తోడుగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో

02

---

### టీటీడీ గోశాలపై
# అసత్య ఆరోపణలు మానుకోండి

పేజీ 8

**భూమన వ్యాఖ్యలపై మండిపడ్డ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు**



కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి భక్తుల మనో భావాలను దెబ్బతీసే విధంగా టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు.

---

# ఆమె సైతం.. అన్నదాతల కోసం!



- ఉన్నత విద్యాభ్యాసం.. గ్రామాల్లోనే ఉద్యోగం..
- ఎండిన పల్లెల్లో మళ్లీ వసంతం రావాలి
- పంటకు గిట్టుబాటు ధర కోసం మార్కెటింగ్ సౌకర్యం
- సేంద్రీయ పద్ధతుల్లో సేద్యమే లాభదాయకం
- 'వాసన్' స్వచ్ఛంద సంస్థ మార్కెటింగ్ కోఆర్డినేటర్ 'మల్లెల నిరోషా' సక్సెస్ స్టోరీ

'ఎడారి నేలపై అన్నదాతల చెమట చుక్కలే చరిత్ర సృష్టిస్తాయి'... అంటూ గుండెల నిండా ఆకాశమంత భరోసా ఇస్తున్నది ఎవరో తెలుసా? ఎండిన పల్లెల్లో మళ్లీ వసంతం రావాలని కలలుగంటున్న ఆధునిక యువతి మల్లెల నిరోషా. ఉన్నత విద్యను అభ్యసించినా.. గ్రామీణ మహిళలు, రైతన్నల కళ్ళలో ఆనందం చూడాలని నిరంతరం తపిస్తోంది.. శ్రమిస్తోందామే! సహజంగా నేటి యువత చాలామంది డాక్టరో.. ఇంజనీరో... అయిపోయి నగరాల్లో ఖరీదైన జీవితాన్ని గడపాలని తాపత్రయపడతారు. కానీ నిరోషా అందుకు పూర్తిగా భిన్నం. నిరాడంబర జీవితం.. సమాజం కోసం పనిచేయాలనే ఆధునిక భావజాలం.. శ్రమించే తత్వం.. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు అండగా నిలవడం..



04

---

### అప్పుల ఊబిలోకి జారుకున్న అన్నదాతలు

**రాయదుర్గం నియోజకవర్గంలో ఆకాల వర్షం కర్షకులకు అపారనష్టాన్ని మిగిల్చింది. ఆరుగాలం శ్రమించి 40 నుండి 45 రోజుల్లో చేతికొచ్చే పంట ఈదురు గాలులు, వడగళ్ల వర్షం దెబ్బకు నేలకొరిగింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు నేలపాలు కావడంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది.**

## అకాల వర్షాలు..
# నేలకొరిగిన పంటలు



- పంట నష్టాన్ని అంచనా వేసిన వ్యవసాయాధికారులు
- 1,220 మంది రైతులు, 1,466 హెక్టార్లలో రూ.10.42 కోట్ల పంట నష్టం
- నేనున్నా.. అంటూ రైతులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే కాలవ



రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రతియేటా వ్యవసాయం అనే జూదంలో ఓడిపోతున్నామనే బాధను వ్యక్తం చేస్తున్నారు. భూమి దుక్కి నుండి ఎరువులు విత్తనాల కొనుగోలులో మెళకువలు పాటిస్తూ వేలకు వేల రూపాయలు అప్పు చేసి పెట్టుబడి పెట్టి సాగుచేసినట్లు చెబుతున్నారు. పంట ఏపుగా పెరిగి చేతికొచ్చి అప్పులు తీరి, కొద్దో గొప్పో మిగులుతుందని

3లో

## ఇంటర్ ఫలితాలలో.100 శాతం ఉత్తీర్ణత సాధించిన కూడేరు కెజిబివి స్కూల్



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు కెజిబివి విద్యాలయంలో విద్యను అభ్యసించిన విద్యార్థినీలు ఇంటర్ 2025 ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారని విద్యార్థినీలు తమ తల్లిదండ్రులు కనిన కళలను నిజం చేశారని ఎస్ ఓ ఉమాదేవి పేర్కొన్నారు. యం.శిరీష అనే విద్యార్థినీ 950/1000, బి.లావన్య 942/1000, డి.నజూమ 935/1000 మార్కులు తెచ్చుకుని శభాష్ అనిపించుకున్నారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలు వెలువడ్డాయి. ఇందులో కే.బిందుశ్రీ 419/440, కే.కీర్తన 416/440, ఎం.ఇందు 412/440, బి. శ్వేత 412/440, ఏ. లావన్య412/440 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలను ఎస్ ఓ టీచర్లు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## ఎస్సార్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తాజాగా విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎస్సార్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించారు. అలాగే 460 మార్కులకు పైబడి 32 మంది విద్యార్థులు సాధించగా, 400 మార్కులు పైబడి 80 మంది విద్యార్థులు సాధించడం విశేషం. వీరిలో 470 మార్కులకు గాను రోహిత్ శివ వర్మ 465, హేమచరణ్ రెడ్డి 465, చరణ్ కుమార్ 464, సాహితి 464, ఇంద్రాణి 464 మార్కులు సాధించారు. ఇంతటి విజయ ప్రభంజనం సృష్టించిన విద్యార్థులను ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వరద రెడ్డి, క్యారెక్టర్లు మధుకర్ రెడ్డి సంతోష్ రెడ్డిలు అభినందించారు. కార్యక్ర మంలో అనంతపురం జోనల్ ఇన్చార్జి శివకుమార్, ఏటీఎం జగన్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ జగదీష్ బాబు, గంగాభవాని తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేదింటి విద్యార్థికి ఇంటర్‌లో 975 మార్కులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలో అంకంపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి గుజ్జల సుస్మిత గుత్తి మండలం రాజాపురం ఏపీఎస్ డబ్ల్యూ ఆర్ ఐ ఈ ఎస్ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపిసి లో 1000 మార్కులకు 975 మార్కులు సాధించి, చదువు చెప్పిన గురువులకు, తల్లితండ్రులకు గుర్తింపు తెప్పించింది. విద్యార్థిని తల్లి తండ్రులు మరెన్న, పరిమళ కూలీ పనులు చేసుకుంటూ చదివిస్తున్నారని, అలా పేదింటిలో పుట్టిన విద్యార్థి అధిక మార్కులు సాధించడంతో తల్లిదండ్రుల సంతోషానికి అవధులు లేకుండా పోయింది.

## ఇంటర్ ఫలితాలలో మెరిసిన కేజీబీవీ విద్యార్థినులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్థానిక కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ ఫలితాలలో అత్యధికంగా ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ నాగరత్నబాయి తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో 35 విద్యార్థినిలు పరీక్షలు రాయగా 28 మంది ఉత్తీర్ణత సాధించాలని పర్సంటేజ్ 80% అని కళాశాల అత్యధిక మార్కులు ఈ చిన్మయి 440గాను 405 మార్కులు సాధించి ప్రథమ స్థానం, 400 మార్కులతో కె లలిత ద్వితీయ స్థానం, 394 మార్కులతో బి నందిని తృతీయ స్థానాలు సాధించారన్నారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఫలితాలలో కళాశాలలో 29 మంది పరీక్షలు రాయిగా 28 మంది ఉత్తీర్ణత సాధించారని ద్వితీయ సంవత్సరము 97 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చారని కొనియాడారు. ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 1000 మార్కులు గాను ఎం. జూలీ 909 మార్కులు సాధించి ప్రథమ స్థానం, 890 మార్కులు వై పవిత్ర 890 మార్కులతో ద్వితీయ స్థానం, 884 మార్కులతో డి మేఘన తృతీయ స్థానంలో నిల్చారని తెలిపారు. ప్రథమ ద్వితీయ ఇంటర్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన బాలికలకు ఎస్ఓ, కేజీబీవీ పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో గ్లోబల్ విద్యార్థుల విజయ విహారం...

**రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన గ్లోబల్ గర్ల్స్ కళాశాల విద్యార్థులు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఇంటర్ ఫలితాల్లో అనంతపురం నగరంలోని గ్లోబల్ గర్ల్స్ జూనియర్ కాలేజీ అద్భుతమైన ఫలితాలను సాధించింది. ఫస్ట్ ఇయర్లో రాష్ట్రస్థాయి మూడో ర్యాంకును, సెకండ్ ఇయర్ రాష్ట్రస్థాయి రెండో ర్యాంకును సాధించినట్లు గ్లోబల్ యాజమాన్యం ప్రకటించింది. ఫస్ట్ ఇయర్లో ప్రతి ఇద్దరిలో ఒకరికి 400 పైగా మార్కులు సాధించినట్లు, సెకండియర్ లో ప్రతి ఇద్దరిలో ఒకరు 900 కు పైగా మార్కులు సాధించినట్లు గ్లోబల్ యాజమాన్యం వెల్లడించింది. రాష్ట్రస్థాయిలో గ్లోబల్ గర్ల్స్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అసమానమైన ప్రతిభ కనబరిచి.. గ్లోబల్ అనే పేరుకు సార్థకత చేకూర్చినట్లు గ్లోబల్ యాజమాన్యం ప్రకటించింది. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో అష్టకల శ్రావణి 464మార్కులు, దూదేకుల అనూష 464మార్కులు, ముక్కర యామిని 464 మార్కులు, గొడ్డుమర్రి తనుశ్రీ 463 మార్కులు, బల్లారపు శాలిని 463మార్కులు, ఉలవల మేఘన 462 మార్కులు, జూటూరు సాయిసుధ461 మార్కులు,తుంపెర వైష్ణవి 460 మార్కులు, పొప్పూరి తేజస్విని 460 మార్కులు సాధించినట్లు గ్లోబల్ యాజమాన్యం వెల్లడించింది. జూనియర్ ఇంటర్ బైపీసీలో తపాల్ షరీఫా 433 మార్కులు, బండూర్ పటేల్ యశస్విని 431 మార్కులు,సాకే పూజిత 430 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో గొల్లపల్లి ఆశ్రిత 989 మార్కులు, గొడ్డుమర్రి భవ్యశ్రీ 988 మార్కులు, ఉట్టార్కర్ స్పందన 988 మార్కులు, పులసాని సాయి భార్గవి 987 మార్కులు, బుక్కపట్నం అఫ్కరున్నీసా నాహియా 986 మార్కులు, మల్లి రెడ్డి గారి దివ్య శ్రీ 985 మార్కులు, పట్నం హస్మిత 985 మార్కులు,పెనుగొండ్ల హారిక 981, జర్రిపోతుల సుస్మిత 980 మార్కులు, ఆది ఆంధ్రుల ప్రీతి 980 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ బైపీసీలో బలిజ విద్య శ్రీ సాయి 977 మార్కులు, బోటు మెర్సీ గ్లాండీ 977 మార్కులు, అంకిరెడ్డి యశ్వంతి రెడ్డి 976 మార్కులు ,కంపా అనూష 973 మార్కులు,మరువపల్లి కీర్తిన 971 మార్కులు సాధించినట్లు గ్లోబల్ యాజమాన్యం ప్రకటించింది.

## ఘనంగా హనుమాన్ జయంతి



**పామిడి, మేజర్ న్యూస్** పట్టణంలోని అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రం, పంచమఖ ఆంజనేయస్వామి, గ్రామీణ ప్రాంతాలలోని ఆంజనేయస్వామి దేవాలయాలలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రంలో కార్య సిద్ధి ఆంజనేయ స్వామి మూలవి రాట్కు అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. వివిధ పుష్పాలతో స్వామివారిని అలంకరించారు. అనంతరం భక్తాదులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## నేడు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిబిరానికి వచ్చే రోగులు తమ పాత హెల్త్ రికార్డులతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు తీసుకొని హాజరవ్వాలని ఆయన తెలిపారు. ఈ సదవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సూపర్ స్పెషాలిటీలో రచ్చ రచ్చ...

▸▸ మొదటి పేజీ తరువాయి

కూడా పాలన అసవ్యస్తంగా మారి రోగులకు తీవ్ర ఇబ్బందులు కలిగజేసే పరిస్థితి నెలపొందని విమర్శిస్తున్నారు. ఉన్నతాధికారులు కనీసం పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితికి ప్రధాన కారణం అంటూ విమర్శిస్తున్నారు. కనీసం ఉద్యోగులను తమ విధులను నిర్వర్తించలేని దుర్భరమైన దౌర్భాగ్యమైన పరిస్థితికి అక్కడి పరిస్థితి దిగజారింది అంటూ విమర్శిస్తున్నారు. ఎవరు తవ్విన గోతిలో వారే పడతారు అనేందుకు ఈ అంశమే ప్రధాన నిదర్శనమని విమర్శిస్తున్నారు.

**పోలీసుల రంగ ప్రవేశం :** సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి శుక్రవారం మధ్యాహ్నం ఒక్కసారిగా పోలీసులు రంగ ప్రవేశం చేశారు. కానీ అక్కడి ఉన్నతాధికారులకు ఏమి జరిగిందో కనీస సమాచారం కూడా లేకుండా వారు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. అక్కడి సిబ్బంది ఉన్నతాధికారులపై ఫిర్యాదు చేశారని దీంతో పోలీసులు సూపర్ స్పెషాలిటీకి వచ్చారనే కనీస సమాచారాన్ని కూడా తెలుసుకోలేని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో అక్కడి ఉన్నతాధికారులు ఉన్నారంటే వారి అవివేకానికి ప్రధాన నిదర్శనం అని చెప్పవచ్చు. ఈ అంశానికి సంబంధించి గతంలో అనేక కథనాలు జరుగుతున్న నిర్లక్ష్యాన్ని వివరిస్తూ సూర్యా దినపత్రిక కథనాలను ప్రచురిం చింది. వాటిపై చర్యలు తీసుకోకుండా అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తమ వ్యవహారాన్ని చక్కబెట్టుకొని ఆసుపత్రి వ్యవహారంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో జిల్లా స్థాయిలో సత్తా చాటిన ఆయేషా

**గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపల్ లెక్చరర్లు శ్రమ అంటున్న విద్యార్థులు**

**జిల్లా మొదటి స్థానంలో చూడాలని ఉంది**

**ప్రిన్సిపాల్ ఆంజనేయులు**




**కనేకల్లు, మేజర్ న్యూస్ :** శనివారం వచ్చిన ఇంటర్ ఫలితాలలో రాయదుర్గం నియోజవర్గంలోని మొదటి స్థానంలో వేయి మార్కులకు గాను 976 మార్కులు సాధించి బిస్కెట్ల అయేషా ఫలితాలు సాధించింది. కనేకల్ కు చెందిన అబ్దుల్ రఫ్ కుమార్తె బిస్కెట్ల అయేషా జిల్లా వ్యాప్తంగా రెండవ స్థానంలోనూ నియోజకవర్గ మొదటి స్థానంలోనూ ఫలితాలు సాధించి కార్పొరేట్ కాలేజీలకు దీటుగా గవర్నమెంట్ కాలేజీలు కూడా ఉన్నాయని నిరూపించింది. అలాగే పెద్ద దేవర అమీనా ఫిజా వేయి మార్కులకు 970 మార్కులు సాధించాడు. అలాగే కేస్ శిక్షావలి 1000 మార్కులకు గాను 967 మార్కులు సాధించాడు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో ఆదినారాయణ కుమార్తె పూజారి అర్చన 470 మార్కులు గాను 459 మార్కులు సాధించి కాలేజీ ప్రథమ స్థానంలో నిలిచింది అలాగే ఇల్లూరు గోపీచంద్ 470 గాను 451 మార్కులు సాధించారు. అలాగే పిఎండి యూసబ్ 470 మార్కులు గాను 448 మార్కులు ఈ సందర్భంగా శనివారం ప్రిన్సిపాల్ ఆంజనేయులు కాలేజీ సిబ్బందితో కలిసి విద్యార్థులు వారు పేరంట్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇంటర్ సెకండియర్ లో రాయదుర్గ నియోజవర్గం మొదటి స్థానంలో వచ్చిన అయేషా మరియు ఇంటర్ మొదటి సంవత్సరంలో కాలేజ్ ప్రథమ స్థానంలో వచ్చిన అర్చన వారి పేరెంట్స్ బిస్కెట్లు అబ్దుల్ రఫ్ ఆదినారాయణ మాట్లాడుతూ గవర్నమెంట్ గవర్నమెంట్ కాలేజీలో వద్దని ప్రైవేట్ కాలేజీలో చేర్పించాలని తన స్నేహితులు చెప్పిన వినుకొండ గవర్నమెంట్ కాలేజీలో చేర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చలర్లు రామాంజనేయులు, వెంకటేశులు, రమేషు, ధనుంజయ, అన్వర్ భాష, వీరేష్, నాగ ప్రసాద్ జై కృష్ణ శైలజ లక్ష్మి విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ చిక్కణేశ్వర స్వామి ఉత్సవ ఊరేగింపు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ చిక్కనేశ్వర స్వామి రథోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నారు. దీని సందర్భంగా శనివారం సాయంత్రం శ్రీ చిక్కనేశ్వర స్వామి ఉత్సవమూర్తిని ఉత్సవం పై కనేకల్ పట్టణం ప్రధాన విధుల గుండా అంగరంగ వైభవంగా బాణా సంచా పేలుస్తూ మేళ తాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. శ్రీ చిక్కనేశ్వర స్వామి మూల విరాట్ స్థిర ప్రతిష్ట చేశారు కాబట్టి భక్తులే దేవాలయం దగ్గరకు వచ్చి ఆ చిక్కనేశ్వర స్వామి దర్శించుకుంటారు. ముసలి వాళ్లు కాలు లేని వారు ఇంటి దగ్గరే ఉంటూ వారికోసం దేవుడే ఉత్సవమూర్తిగా వారి ఇంటి వద్దకే వెళ్లి దేవాలయానికి రాని వారికి దర్శనమిస్తుంటాడని భక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ప్రసాద్ రెడ్డి, వేలూరు మరియప్ప, ముత్తుస్వామి, వీరశ్ స్వామి, కృష్ణారెడ్డి, వెంకటేశులు, ప్రసాద్, మంజునాథ, పొన్నూరు స్వామి, గోవిందు, ముక్కన్న తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలు.. నేలకొరిగిన పంటలు

▸▸ మొదటి పేజీ తరువాయి

రైతులు ఆశపడుతున్న తరుణంలో పంటలు నేలపాలు కావడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇలా అయితే ఎలా బ్రతకాలి అంటూ కన్నీరు కార్చుతున్నారు. ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు. అలాగే భారీ ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు కూడా నేలకొరగడంతో నియోజకవర్గ ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



61 ఎకరాల్లో దెబ్బతిన్న ఉద్యానవన పంటలు

## పంటనష్టాన్ని అంచనా వేసిన వ్యవసాయాధికారులు

గత గురు, శుక్రవారాల్లో రెండు రోజులుగా నియోజకవర్గంలో కురిసిన అకాల వర్షం, ఈదురు గాలుల వల్ల జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసినట్లు వ్యవసాయ ఉపసంచాలకులు లక్ష్మా నాయక్, ఆయా మండలాల ఏఓలు తెలిపారు. ఇందులో మొక్కజొన్న రైతులే ఎక్కువగా నష్టపోయినట్లు అధికారుల రికార్డులు వెల్లడిస్తున్నాయి. మొత్తం ఐదు మండలాల్లో 1,466 హెక్టార్లలో మొక్కజొన్న, వరి, పత్తి పంట సాగు చేసిన 1,220 మంది రైతులకు రూ.10.42 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లినట్లు తేల్చారు. ఇందులో 631 మంది రైతులు 552 హెక్టార్లలో సాగు చేసిన మొక్క జొన్న పంటలు దెబ్బతిన్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి.



### ప్యాక్ హౌస్ పైకప్పు రేకులు ఎగిరిపడ్డాయి

నేను నా సోదరుడు కలిసి 8 ఎకరాల్లో మామిడి పంట వేశాము. గ్రేడింగ్ చేసి ప్యాక్ చేయడం కోసం గత ప్రభుత్వంలో ప్యాక్ హౌస్ ఏర్పాటు చేసుకున్నాం. గురు, శుక్రవారాల్లో వీచిన ఈదురు గాలులకు మామిడి కాయలు నేలరాలాయి. ప్యాక్ హౌస్ రేకులు సుమారు అరకిలోమీటర్ దూరంలో ఎగిరి పడ్డాయి. దీంతో సుమారు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లింది. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నా.

**ధర్మా నాయక్,**
**ఉద్యానరైతు, ఆవుల డట్ల, రాయదుర్గం**

నియోజకవర్గంలోని కణేకల్లు, బొమ్మనహాళ్, రాయదుర్గం మండలాల్లో సుమారు 61 ఎకరాల్లో సాగుచేసిన అరటి, బొప్పాయి, స్వీట్ ఆరెంజ్, బూడిద గుమ్మడి పంటలకు సుమారు రూ.70 లక్షలు నష్టం వాటిల్లినట్లు ఉద్యానవనశాఖ అధికారి యామిని తెలిపారు. అలాగే వంద ఎకరాల్లో మామిడి పంటలో కాయలు నేలరాలినట్లు ఆమె తెలిపారు.

**నేనున్నా ...అధైర్య పడొద్దు :**
**అన్నదాతలకు అభయమిచ్చిన ఎమ్మెల్యే కాలవ**

అకాల వర్షం. ఈదురు గాలులు, వడగళ్ల వానకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చేస్తాను. ఎవరూ అధైర్య పడొద్దు. నియోజకవర్గంలోని కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాల్లో అకాల వర్షం వల్ల జరిగిన నష్టాన్ని కళ్లారా చూసి నిర్ఘాంత పోయాను. రైతుల దీనగాథలు విన్నాను. ఎంతో మంది రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. అన్నదాతలకు జరిగిన నష్టం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి, బాధిత రైతులకు న్యాయం చేస్తా.

# ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ విద్యాలయం టాప్

## విద్యార్థినులను అభినందించిన ఎస్ ఓ శిల్పా



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్ ఫలితాల్లో కస్తూరిబాయి గాంధీ విద్యాలయం మండలంలో టాప్‌లో నిలిచింది. కేజీబీవీ విద్యాలయంలో శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలు లో ఇలా.. ఇంటర్మీడియట్ లో డి. బషీరా 970/1000 మండలంలో అత్యధిక మార్కులతో నిలవగా, రెండో ర్యాంకులో కే. కీర్తి (969/1000), ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మొదటి ర్యాంక్ వి. వైష్ణవి(489/500) సాధించి నిలవగా, రెండో ర్యాంక్ హెచ్.అక్షయ(488/500) మూడో ర్యాంక్ బి. వెన్నల (473/500) సాధించి మండలంలో తమకంటూ గుర్తింపు తెచ్చిన ( హీరేహాళ్ కస్తూరిబా గాంధీ విద్యాలయంలో పేద బడుగు బలహీన వర్గాలకు విద్యార్థినిలు మండలంలో 97% ఉత్తీర్ణతతో సాధించడం టాపుగా నిలవడంతో ఆ విద్యాలయ ఎస్ ఓ శిల్పా, విద్యాలయ సిబ్బంది కేక్ కోసి మిఠాయిలు పంచుకున్నారు.మండలంలో సుదీర ప్రాంతాల నుంచి వచ్చి విద్యాలయంలో తమకు తామే పోటీగా నిలిచిన కేజీబీవీ విద్యాలయ విద్యార్థినిలకు మండల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండలంలో టాప్ నిలిచినందుకు విద్యాలయం ప్రిన్సిపాల్ శిల్పా, జె. విజయలక్ష్మి, ఏఎన్ ఎం. వై. గిరిజ, జి. వీరకుమారి, పి. జయమ్మ, ఏ. సుగుణ సిబ్బంది ని ప్రిన్సిపాల్ అభినందించారు.

# మురడి లో వైభవంగా హనుమాన్ విజయోత్సవం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ధి గాంచిన మురడి ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం వైభవంగా హనుమాన్ విజయో త్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి సుప్రభాతతో మొదలుకొని కుంకుమార్చన, ఆకు పూజ, వెండి కవచ అలంకరణ, పుష్పాలంకరణ, మహా ని వేదన, మహా మంగళహారతి తదితర ప్రత్యేక విశేషమైన పూజలు నిర్వహించినట్లు ఆలయ ఈవో కే. నరసిం హారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్య మండలి సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు తరలివచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించినట్లు పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా...
# జోడులింగాల శ్రీ సంగమేశ్వర స్వామి రథోత్సవం

▸▸ మొదటి పేజీ తరువాయి

యొక్క మానసిక రుగ్మతలు, ఇతి బాధలు, తొలగిపోతాయని, వారు కోరిన కోరికలు తిరిపోయి స్వామివారు అనుగ్రహిస్తాడు అని ఇక్కడ ఉన్నటువంటి భక్తుల నమ్మకం, ఈ రథోత్సవ కార్యక్రమానికి వచ్చిన భక్తులు యువకులు ప్రజలు తమ చరవానిలో ఆ రథోత్సవం దృశ్యాలను చిత్రీకరించడం కోసం పోటీపడ్డారు. “. నమ్మి కొలిచే భక్తులకు కొంగుబంగారంగా విరాజిల్లుతున్న ఈ దేవాలయం కర్ణాటక రాష్ట్రానికి అతి చేరువలో ఉండడం, తమిళనాడు భక్తులు అధికంగా ఈ దేవాలయానికి రావడం గమనార్హం. ప్రజలందరూ నేత్రానం దంగా రథోత్సవాన్ని తిలకించడానికి ఏర్పాట్లు చేశారు.

# పవన్ కళ్యాణ్ కుమారుడు చిరంజీవి మార్క్ శంకర్ ఆరోగ్యం బాగుండాలని పత్తి చంద్రశేఖర్ ప్రత్యేక పూజలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రెండవ కుమారుడు చిరంజీవి మార్క్ శంకర్ ఆరోగ్యం బాగుండాలని హను మాన్ జయంతి సందర్భంగా జనసేన జిల్లా ప్రధాన కార్య దర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ ప్రత్యేక పూజలు జరిపించారు. అందులో భాగంగా శనివారం ఉదయం హోమం చేయించి ఆంజనేయ స్వామి దేవాల యంలో చిరంజీవి మార్క్ శంకర్ పేరిట సింధూరార్చన చేయించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్లో ప్రతిభ చాటిన గ్రామీణ విద్యార్థిని ప్రత్యూష



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : వజ్రకరూరు మండలం కట్టకిందపల్లి గ్రామానికి చెందిన మేకల ఓబిరెడ్డి కుమార్తె మేకల ప్రత్యూష ఇంటర్మీడియట్ ఫలితాల్లో తన సత్తా చాటింది. గుడిబండ మహాత్మ జ్యోతిరావు పూలే గర్ల్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న ప్రత్యూష ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 956 మార్కులు సాధించడంతో తల్లిదండ్రులు, అధ్యాపకులు బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యూషను అభినందించారు.

# బడి పిల్లలకు మెరుగైన విద్యా బోధన చేయాలి

## మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు ఉపాధ్యాయులు మెరుగైన, నాణ్యమైన బోధన అందించాలని మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప తెలిపారు. గురువారం మండలంలోని పొట్టిపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ తిమ్మప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఐదో తరగతి చదివే విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి బియ్యము, గుడ్లు, చిక్కి, రాగి పిండి, బెల్లంకు సంబంధించి నిల్వల వివరాలను హెచ్ఎం శ్రీదేవిని అడిగి తెలుసుకున్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంలో భాగంగా తయారైన భోజన నాణ్యతను పరిశీలించారు. రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఏజెన్సీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాంబాబు పాల్గొన్నారు.

# దుర్గా రామలింగేశ్వర స్వామి నూతన దేవాలయ నిర్మాణానికి నిర్దిష్ట కార్యాచరణ

## జరుట్ల రామలింగేశ్వర స్వామి సన్నిధిలో దేవదాయ శాఖ స్తపతి పి పరమేశ్వరప్ప



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : మండలంలో దక్షిణ కాశీగా పేరొందిన శ్రీ శ్రీ శ్రీ జరుట్ల రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని విజయవాడ ప్రధాన కార్యాలయం దేవదాయ శాఖ స్తపతి పి పరమేశ్వరప్ప కర్నూల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. శ్రీనివాస్ ప్రసాద్, కర్నూల్ అసిస్టెంట్ స్తపతి జి. సుబ్రహ్మణ్యం తో కలిసి శనివారం సందర్శించారు. దేవాలయం కార్యనిర్వాహణాధికారి అంగదాల కృష్ణయ్య వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు రాజేంద్ర స్వామి అంతరాలయంలోని రామలింగేశ్వర స్వామి సన్నిధిలో వారి పేరు మీద ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం స్వామి శ్వేత వస్త్రం కప్పి రామలింగేశ్వర స్వామి ఆశీర్వచనాన్ని అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. శ్రీ దుర్గా రామలింగేశ్వర స్వామి దేవాలయం నూతన నిర్మాణ పనుల కార్యాచరణ పై గ్రామస్తులతో సమీక్షించారు. గర్భాలయం, దేవాలయ పరిసరాలను పరిశీలించి వారికి అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారు. అన్ని రకాల వాస్తు పరిశీలించి, నూతన దేవాలయ నమూనా తయారీకి నిర్దిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్తామని దేవదాయ శాఖ స్తపతి పి. పరమేశ్వరప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ సంగమేశ్వర స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహణ

**కూడేరు గ్రామ పెద్దలకు కు ఆలయ అధికారులకు**
**ప్రత్యేక ధన్యవాదములుతెలిపిన**
**కూడేరు యం పి టి సి తోపుదుర్తి వెంకట్ లక్ష్మి**



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల లోని ప్రసిద్ధి గాంచిన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన కూడేరు గ్రామ పెద్దలకు ఆలయ అధికారులు కు కూడేరు యం పి టి సి తోపుదుర్తి వెంకట లక్ష్మి శనివారం ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈమె ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ముఖ్యం గా గత 6 నెలలు నుండి రేయింబవులు ఎంతో కష్ట పడి నిర్మించిననూతన రథ నిర్మాణ నిర్వాహకులు కు అలాగే ప్రతి ఒక్క శివ భక్తులు ముందుకు వచ్చి విరాళాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరు న ధన్యవాదములు తెలిపారు.

# బార్ అసోసియేషన్ చైర్మన్ గురు ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు రాయల్ మురళి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ అనంతపురం జిల్లా బార్ అసోసియేషన్ చైర్మన్గా ఆరవసారి ఎన్నికైన సందర్భంగా సీనియర్ అడ్వకేట్ గురు ప్రసాద్ ని ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మాజీ కార్పొరేటర్ రంగాచారి, టిడిపి సీనియర్ నాయకులు టైలర్ శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గురు ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు.



## వైభవంగా మల్లేశ్వర స్వామి రథోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణములో వెలసిన అతి పురాతన మల్లేశ్వర ఆలయంలో భ్రమరాంబిక సమేత మల్లేశ్వర స్వామి మహారథోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా, నేత్రానంద భరితంగా సాగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు హంపయ్య స్వామి సతీ సమేత మల్లేశ్వర స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి మహారథం వద్దకు చేర్చారు. అంతకు పౌర్ణమి శనివారం ఉదయాన్నే మల్లేశ్వర స్వామికి రుద్రాభిషేకం, విశిష్ట పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం 5.45ని.లకు బలిహరణం సమర్పించారు. నిర్దేశిత సమయానికి భ్రమరాంబిక సమేత మల్లేశ్వర స్వామి ఉత్సవమూర్తులను రథంపై కొలువు దీర్చారు. అనంతరం శ్రీశైల వాసా మల్లేశ్వర అన్న వందలాదిమంది భక్తజన సందోహం నడుమ స్వామి వారి మహారథం ప్రధాన రోడ్డు మార్గాన చెరువు కట్ట వద్ద ఉన్న బసవన్న గుడి వరకు లాగి తిరిగి యధా స్థానానికి చేర్చారు. వందలాది భక్త జనం రథం పైకి అరటి పళ్ళు విసిరి తమ మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవ వేడుకల్లో భాగంగా ఆలయ ప్రాంగణం రాత్రి రంగురంగుల విద్యుత్తు దీపాలతో నూతన శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఉదయం నుంచి రాత్రి వరకు వందలాదిగా భక్తులు ఆలయ సన్నిధికి చేరి మల్లేశ్వరుని మూలమూర్తికి విశేష పూజలు నిర్వహించారు. రథోత్సవాన్ని పురస్కరించుకొని ఉరవకొండ సిఐ మహానంది ఆదేశాల మేరకు ఎస్సై జనార్దన్ నాయుడు తన సిబ్బందితో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కొల్లి బసవరాజు, దేవాలయ కమిటీ, అర్చక బృందం, భక్తులు పాల్గొన్నారు.

### దుద్దేకుంట గ్రామం
## మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వార్షికోత్సవం




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దుద్దేకుంట ప్రాథమికోన్నత పాఠశాల నందు వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంఈఓ మల్లారెడ్డి హరికృష్ణ అధ్యక్షతన ప్రధానోపాధ్యాయులు పి వెంకట సురేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఈ పాఠశాల 1/6/1959లో స్థాపించారని. పాఠశాల అంచెలంచెలుగా ఎదిగి 1980 సంవత్సరం నందు ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధి చెందిందని అనంతరం 1/ 9/ 2002 సంవత్సరం ఉన్నత పాఠశాలగా అభివృద్ధి చెంది నేటికీ అత్యుత్తమైన విద్యా ఫలాలను అందిస్తున్నదని, ఇందులో చదివిన వారు గొప్ప గొప్ప పదవులులో ఉన్నారని అందులో ఒకరైన ఆదిమూర్తి డిఎస్పి గా పోలీస్ డిపార్ట్మెంట్ నందు ఉన్నత స్థాయిలో ఉన్నారని వారు పాఠశాల మీద ఉన్న ప్రేమతో విద్యార్థులకు కావాల్సిన ఆట వస్తువులు, బుక్స్ ఇవ్వడం జరుగుతుందని, విద్యా కార్యక్రమాలకు సాయం అందిస్తున్నారని, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, గుడిపూటి నాగరాజు, శ్రీనాథ్, ఎర్రి స్వామి, మారుతి, శ్రీనివాసుల, సిద్ధప్ప పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి అయ్యే ఖర్చు మొత్తం పెట్టుకొని తమకు చదువు చెప్పిన గురువుల్ని సన్మానించుకొని వారి గురుభక్తి చాటుకున్నారని అలాగే రామాంజనేయులు, గ్రామ సర్పంచ్ రత్నమ్మ వారు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం అనంతరం విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నజీర్ భాష, వేణుగోపాల్, సరస్వతి నల్లపరెడ్డి, పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






## ఆమె సైతం.. అన్నదాతల కోసం!

(శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్)

ఇదే.. ఆమె ఆకుపచ్చని సంకల్పం. ఉదయం లేవగానే మహిళా వ్యవసాయ కూలీలతో కలిసి పొలాలకు వెళ్లడం.. పంట సాగు పద్ధతులను పరిశీలించి.. రైతులకు తగిన సలహాలు సూచనలు ఇవ్వడం.. కోతకొచ్చిన పంటకు మార్కెట్ సౌకర్యం, గిట్టుబాటు ధర కోసం ఆలోచించి చేతనైన సాయం చేయడం... ఇదీ.. మంచి మనసున్న ఈ మట్టి తల్లి దినచర్య. అందుకే.. కలిసొచ్చే కాలానికి.. నడిచొచ్చే (నిరోషా లాంటి) కూతురు కావాలని ఆశించారు ఆమె తల్లిదండ్రులు. 'సూర్య' నేటి దినపత్రికకు నిరోషా రెడ్డి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూ... ఆమె మాటల్లోనే...

### రైతుల కష్టం.. దేశానికి సౌభాగ్యం!

మాది శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి. అమ్మానాన్నలు మల్లెల సుజాత, వెంకటరమణారెడ్డి. మాది వ్యవసాయ కుటుంబమే. అందుకే.. చిన్నప్పుడు ఇంట్లో అమ్మానాన్నలతో పాటు పొలానికి వెళ్లేదాన్ని. మా అమ్మమ్మ ఊరు బుక్కరాయసముద్రం మండలం చిన్న కొత్తపల్లిలోనూ రోజంతా ఎక్కువగా పొలంలోనే గడిపేదాన్ని. అక్కడ ఎండలో ఉదయం నుంచి సాయంత్రం దాకా పనిచేసే రైతుల కష్టాన్ని ఊహ తెలిసినప్పటి నుంచి ప్రత్యక్షంగా చూశాను. అందుకే రైతుల కోసం ఏదో ఒకటి చేయాలని నా మనసులో ఒక ఆలోచన చిన్నపాటి విత్తనంలా నాటుకుపోయింది.

నాకు ఒక చెల్లెలు. నేనే పెద్దమ్మాయిని. మహారాష్ట్రలోని సోలాపూర్ లో బీఎస్సీ అగ్రికల్చర్ కోర్స్ (2018) పూర్తి చేశాను. పల్లెల్లో రైతుల కోసం పనిచేయాలనే సంకల్పంతోనే ఈ కోర్స్ అభ్యసించాను. ఎంపీఈవోగా ఉద్యోగం వచ్చింది. కొన్నాళ్లు పనిచేసే ఆ తర్వాత ఆసక్తి లేక మానేశాను. రైతు బిడ్డగా.. నేను కూడా దేశానికి అంతో.. ఇంతో... ఉపయోగపడాలన్నది నా ఆకాంక్ష. అందుకే ఎండిన పల్లెల్లో మళ్లీ వసంతం చిగురించాలని... అందుకోసం నా వంతుగా శ్రమించాలని ఆరాటపడుతున్నాను. కార్పొరేట్ కంపెనీల కన్నా... స్వచ్ఛంద సంస్థల్లో అయితేనే రైతులతో కలిసి పని చేసే అవకాశం ఉంటుందని ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో పనిచేయాలని నిర్ణయించుకున్నాను. గతంలో నాలుగు సంవత్సరాల పాటు ఏపీ మాస్ అనే స్వచ్ఛంద సంస్థలో సీఈఓగా తాడిపత్రి కేంద్రంగా పనిచేశాను. ప్రస్తుతం 'వాటర్ షెడ్ సపోర్ట్ సర్వీసెస్ అండ్ యాక్టివిటీస్ నెట్వర్క్( డబ్ల్యూఏఎస్ఎస్ ఏఎన్- వాసన్) అనే స్వచ్ఛంద సంస్థలో శ్రీ సత్య సాయి జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ గా పనిచేస్తున్నాను. సేంద్రీయ పద్ధతుల్లో పంట సాగు, మార్కెటింగ్ సౌకర్యం, జీవామృతంతో ఎరువుల తయారీ మొదలైన వాటికి సంబంధించి రైతులకు సలహాలు సూచనలు ఇస్తున్నాను. మిల్లెట్స్ తో పోషకాహార తయారీలో శిక్షణ ఇచ్చి, అమ్ముకోవడానికి గల అవకాశాలను కల్పిస్తున్నాం. శ్రీ సత్య సాయి, అన్నమయ్య జిల్లాల్లో ఎంటర్ప్రెన్యూస్ ను వంద మంది దాకా తయారు చేశాం.

### స్వయం ఉపాధి కోసం 'పోషణ వనిత' కార్యక్రమం

నాలుగు నెలల క్రితం వాసన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళల స్వయం ఉపాధి కోసం 'పోషణ వనిత' అనే కార్యక్రమాన్ని ప్రారంభించాం. సంప్రదాయ ధాన్యాల ఆవశ్యకతను తెలియజేస్తూ.. గ్రామీణ మహిళలను బృందాలుగా ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి గ్రామంలో ఓ మహిళకు శిక్షణ ఇస్తున్నాం. వంటకాల తయారీకి సరుకులు అందించి, అక్కడికక్కడే వండించి వాటిలో పోషక విలువలు ఎంత ఉపయోగపడతాయో చెబుతున్నాం. ఇలా రాగులు, జొన్నలు, సద్దలు, కొర్రలు, సామలు, అంటు కొర్రలు, ఊదర్లు.. ఇలా సంప్రదాయ ధాన్యాలతో వంటలు వండించడంలో మహిళలకు శిక్షణ ఇస్తున్నాం. ఆ సంప్రదాయ వంటలను అమ్ముకోవడానికి అవకాశాలు కల్పిస్తున్నాం. ప్రస్తుతం 198 పల్లెలో ఈ ప్రోగ్రాం నడుస్తోంది. అంతేకాకుండా 'ఫామ్ టు టేబుల్ ' 'రెడీ టు ఈట్ 'అనే మరో రెండు కార్యక్రమాలతో డోర్ డెలివరీ పద్ధతికి శ్రీకారం చుట్టాం. హెచ్డిఎఫ్సి బ్యాంక్ సౌజన్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. రైతులు పండించిన పంట నేరుగా వినియోగదారుని వద్దకే చేర్చడం మా కార్యక్రమాల లక్ష్యం. నవధాన్యాలు, కూరగాయలతో చేసిన స్నాక్స్ చాలా ఆరోగ్యకరం. అందుకే రాగి లడ్డు వంటివి తయారు చేయిస్తున్నాం. వీటి అమ్మకాలకు ఎంటర్ ప్రెన్యూర్స్ ఉంటారు. మార్కెట్ లింగేజ్ డోర్ డెలివరీ సిస్టం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

కషాయాల తయారీ కోసం బయో రిసోర్స్ సెంటర్ ( 500 లీటర్లు, 1000 లీటర్ల కెపాసిటీతో) ను ప్రారంభించాం. వీటన్నిటినీ (ప్రతి రైతు దగ్గర) అక్కడే తీసుకోవచ్చు. రైతు కోసరాలను బట్టి ఇంకా కొత్త కొత్త విధానాలతో ముందుకు వెళుతున్నాం. రైతులతో కలిసి పని చేయడం నాకు చాలా ఆత్మసంతృప్తిని కలిగిస్తోంది. ముఖ్యంగా కెమికల్స్ వాడకుండా సేంద్రీయ పద్ధతుల్లో తయారుచేసిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల చాలా రోగాలు మన దరి చేరవు. అందుకే ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులు మరింతగా అవలంభించాలి. బయట నాసిరకం విత్తనాల వాడకం వల్ల పంట ఏపుగా పెరగదు. అందుకే దేశీ విత్తనాలను రైతులకు అందుబాటులోకి తెస్తున్నాం. పూర్వం ఎలాంటి మందులు వాడకుండా మన పెద్దలందరూ ఆరోగ్యంగా ఉండేవారు. అంటే సంప్రదాయ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తినేవారు. మళ్లీ ఇప్పుడు అది చాలా అవసరం. అందుకే మిల్లెట్స్ అవసరాన్ని ప్రచారం చేస్తున్నాం. మా వాసన్ సంస్థ హెడ్ ఆఫీస్ న్యూఢిల్లీలో ఉంది. వైజాగ్, అరకు, ఒడిస్సా తదితరచోట్ల బ్రాంచ్ లు ఉన్నాయి.

## వైభవంగా నవనరసింహ స్వామి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట





**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్త పేట గ్రామ సమీపంలో 63 వ జాతీయ రహదారి ప్రక్కన శని వారం నవ నరశింహ స్వామి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట అంగరంగ వైభవంగా కొనసా గింది. అలయ అభివృద్ధి కమిటీ అద్వర్యంలో నూతనంగా నిర్మించిన నవ నరశింహ అలయం అర్చకుల వేదమంత్రలతో ఉదయం విగ్రహ ప్రాణ ప్రతిష్ట ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అలయం ఎదురుగా ధ్వజస్తంభ ప్రతిష్ట నిర్వహించారు. అంతేకాకుండా స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా చేశారు. ఈ వేడుకలకు గ్రామంతో పాటు అయా ప్రాంతాల నుండి వేలాది మంది పాల్గొని స్వామి వారకి ప్రత్యేక పూజలు చేసి స్వామి కృప పోందారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన ప్రసాదం నిర్వహించారు.

**ప్రత్యేక పూజల్లో గుమ్మనూరు ఈశ్వర్ :** మండలంలోని కొత్తపేట గ్రామంలో నూతనంగా నిర్వహించారు నవ నరశింహ స్వామి విగ్రహ ద్వజస్థంబ ప్రతిష్ట. కళ్యాణోత్సవానికి గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పాల్గొన్నారు. విచ్చేసిన అయనకు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ మల్లోల, టీడీపీ పట్టణ అద్యుక్షుడు యంకే చౌదరి, రమేష్, సూరి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలి : డాక్టర్ నిరీష



**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్ ప్రభుత్వ ఆసుపత్రి నందు టిబి యూనిట్ లో డాక్టర్ నిరీష, డాక్టర్ రాజు, డాక్టర్ హర్షవర్దన టిబి యూనిట్ వైద్యాధికారి ఆధ్వర్యంలో క్షయ వ్యాధి సంక్రమణ పరీక్ష , సివై, టిబి చర్మ పరీక్ష (క్షయ సోకిన రోగి తో పాటు నివసించే వ్యక్తులకి చేయు వైద్య పరీక్షలను) ప్రారంభించారు. ఈ వైద్య పరీక్షలు గురించి ప్రజలకు రోగులకు అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో ఈ వైద్య పరీక్షలను సమర్ధవంతగా అమలు అయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు. టీబీ ల్యాబ్ సూపర్వైజర్ ఎంకే సత్యనారాయణ మాట్లాడుతూ క్షయ వ్యాధిని నిర్ములించే కారక్రమములో భాగంగా భారత ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన ఈ క్షయ పరీక్ష చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. టిబి ట్రీట్మెంట్ ఈ పరీక్షలో సంక్రమణ నిర్ధారణ అయితే టీబీ జబ్బు రాకుండ ముందస్తుగా వాడే మందులని ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుంది అని తెలియచేశారు. ఈ కార్యక్రమములో ల్యాబ్ టెక్నీషియన్ సాయిజిలాని, మరియు కనేకల్ కమ్యూనిటీ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే గర్భవతులకు ఆరోగ్యం

### - ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఈశ్వరమ్మ



రాయదుర్గం, మేజర్ న్యూస్: అంగన్వాడీ కేంద్రాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పౌష్టికాహారాన్ని సక్రమంగా తీసుకుంటే గర్భవతులు ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈశ్వరమ్మ అన్నారు. ఏడవ పౌష్టికాహార పక్షోత్సవా ల్లో భాగంగా రాయదుర్గం మండలం పల్లేపల్లి గ్రామంలోని ఒకటి రెండు అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం బాలింతలు, గర్భవతులు, వారి భర్తలకు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై ఆమె అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భవతులు బాలింతలకు భర్తలు సహాయంగా ఉండాలని సూచించారు. ఏడవ నెల నుండి అదనపు ఆహారం మొదలుపెట్టి ఏ వయసులో ఎంత మోతాదు ఇవ్వాలి. ఎలాంటి ఆహారం ఇవ్వాలి అనే విషయాలను బాలింతలకు వివరించారు. అలాగే ముర్రుపాలు ,తల్లిపాల ప్రాముఖ్యత , వెయ్యి రోజుల సంరక్షణ గురించి ఆమె తెలియజేశారు . అనంతరం ఆమె గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుజాత, ఉల్లిగమ్మ , ఏఎన్ఎం ఆదిలక్ష్మి , ఆయాలు , ఆశా వర్కర్లు ,బాలింతలు, గర్భవతులు , భర్తలు , పిల్లలు పాల్గొన్నారు.

## పెరవలిలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలంలోని పెరవలి గ్రామంలో రాయలసీమ అస్సోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరిక గంగిరెడ్డి సూర్యారెడ్డి సౌజన్యంతో బాజి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ రామిరెడ్డి గారి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తోంది. ఈనెల 8వ తేదీ నుంచి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శంకర్ నేత్రాలయ పుట్టపర్తి వైద్యులు శంకర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అరుల్ కుమార్,ప్రాజెక్ట్ మేనేజర్ భానుప్రకాష్ రెడ్డి ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు 120 మందికి పైగా వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ఇక్కడే ఆపరేషన్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా బాజి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ వరకూ వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షలు చేయించుకునే వారితోపాటు సహాయకులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని పెరవలి ప్రజలతోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారురు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా బండి కిరణ్ కుమార్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వైఎస్ఆర్ సీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా అనంతపురము నియోజకవర్గానికి చెందిన బండి కిరణ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. ఈ సందర్భంగా బండి కిరణ్ కుమార్ వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కి కి, జిల్లా రీజినల్ కోఆర్డినేటర్, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కి, రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు,మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ వెన్నపూస రవీంద్రా రెడ్డి కి , అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కి , పార్టీ పెద్దలందరికీ తెలియజేశారు. బండి కిరణ్ కుమార్ ఎంపికపై జిల్లా,మండలం, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో విద్యానిధి విజయకేతనం



పరిగి మేజర్ న్యూస్: ఇంటర్ బోర్డు నిర్వహించిన ఇంటర్ పరీక్ష ఫలితాలను శనివారం ప్రకటించింది. 2024-25 విద్యా సంవత్సరానికి పరిగి మండలంలోని విద్యానిధి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారు. సీనియర్ ఇంటర్లో ఎంపీసీ వేయి మార్కులకు గాను 983,982,982 ముగ్గురు విద్యార్థులు సాధించారు, అదేవిధంగా బైపిసి లో మరో ముగ్గురు విద్యార్థులు 976, 973 , 968 మార్కులు సాధించారు, సీఈసీలో 948,945,936 మార్కులు సాధించి ప్రతిప కనపరిచారు. ఈ విద్యా సంవత్సరం మొదటి సంవత్సరం 85% రెండవ సంవత్సరం 90% ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్లారెడ్డి తెలిపారు.






# మీ పిల్లలకు ఇలాంటి భోజనం పెడతారా?

### - సిబ్బంది పనితీరుపై మండిపడ్డ...సోంపాలెం నాగభూషణం

తనకల్లు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని సిజి ప్రాజెక్ట్ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థి నిలకు సరైన భోజన వసతి కల్పించడం లేదని తెలుసుకున్న జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ శనివారం పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారంతో ఎదగాల్సిన పిల్లలకు రాళ్ళు లాంటి ఇడ్లీ, నీళ్ల లాంటి సాంబార్, చెట్నీ పెట్టడమేమిటని.. మీ పిల్లలకు ఇలాంటి భోజనమే పెడతారా? అని సిబ్బందిని ప్రశ్నిం చారు. గతంలో కూడా మెనూ ప్రకారం భోజ నాలు పెట్టడం లేదని, పరిసరాలు అపరి శుభ్రంగా ఉన్నాయని, సిబ్బంది పనితీరు మార్చుకోవాలని ఆదేశించారు. ఇటీవల కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కళాశాల ఆకస్మిక తనిఖీల లో అనేక అవకతవకలు బయటపడ్డాయని, అయినా కూడా



సిబ్బందిలో మార్పు రాకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పరిశీలించి నాణ్యమైన విద్యతో పాటు భోజన వసతులు కల్పించాలని ఆయన కోరారు.

## వైభవంగా పురాతన లక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాలు

### అంగరంగ వైభవంగా స్వామివారి రథోత్సవం

బుక్కపట్నం మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నం మండల కేంద్రంలోని పురాతన లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వారం రోజులుగా శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీనారాయణ స్వామి కి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. అత్యంత వైభవంగా శ్రీదేవి,భూదేవి సమేత లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కనులారా తిలకించిన భక్తజనం భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం జరిగిన రథోత్సవం భక్త జన సందోహం నడుమ కనుల పండుగలా జరిగింది. శ్రీదేవి,భూదేవి సమేత లక్ష్మీనారాయణ స్వామి రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. మూడు రోజులపాటు జరగనున్న ఈ బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొన్నారు.



## విద్యార్థులు సాంకేతికత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని ఎస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో రెండు రోజుల కామర్స్ అండ్ మేనేజ్మెంట్ జాతీయ కాన్ఫరెన్స్ శనివారంతో ముగిసింది. తొలుత ఎస్వి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల విజయంలో సాంకేతికత పాత్ర ప్రాముఖ్యతను క్లుప్తంగా వివరించారు. ముఖ్య అతిధి గా హాజరైన ఎస్.కె యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్.ఏవి.రమణ మాట్లాడుతూ వాణిజ్య శాస్రం విలువను తెలియజేశారు. ప్రతి విద్యార్థి ఇలాంటి కాన్ఫిరెన్స్ లో పాల్గొని తమ యొక్క నైపుణ్యాలను పెంచుకొని ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలని ముగింపు సభా పూర్వకంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.ఎ.వి.ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్.డా.టి. శ్రీనివాసులు.ఏవో శ్రీనాథ్, కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.టి.వినయ్ కుమార్,ఆర్గనైజింగ్ కమిటీ మెంబెర్స్,ఇతర కళాశాల అధ్యాపకులు,రీసెర్చ్ స్కాలర్స్ , ,విద్యార్థులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 33 గొర్రె పిల్లలు మృతి



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: గొర్రెలు మేపుకొని జీవనం సాగిస్తూ, ప్రధాన జీవనాధారంగా బ్రతుకుతున్న రైతు నీలారెడ్డిపల్లికి చెందిన నారబోయిన శివకి చెందిన 33గొర్రె పిల్లలు కుక్కల దాడిలో మృతి చెందాయి. ఉదయాన్నే గొర్రె పిల్లలకు పాలు తాపించి, వాటిని ఒక గూడు లో వేసి గొర్రెలను మేపులకు తోలుకొని వెళ్లి తిరిగి సాయంత్రం వచ్చేసరికి ఈ దారుణం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రైతు శివ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపించారు. చూపరులకు ఈ ఘటన హృదయ విధారంగా మారింది.

## ఇంటర్ ఫలితాల్లో పెద్దవడుగూరు ఆణిముత్యం



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్దవడుగూరులో జర్నలిస్ట్ సూర్యనారాయణ కూతురు తేజస్విని ప్రతిభ 940 మార్కులు సాధించి కనబరిచి సామాజిక వర్గాలను ఆశ్చర్య పరచడం పట్ల పలువురు పెద్దలు హర్ష వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాలలో చదివి, ఇంటర్ కూడా కురుగుంట గురుకుల పాఠశాలలో బిఆర్ అంబేద్కర్ రెసిడెన్షియల్ కళాశాలలో ప్రతిభ కనిపించడం పట్ల జర్నలిస్టుల యూనియన్ నాయకులు నాయకులు, వివిధ పార్టీల నాయకులు పలువురు ఆశ వ్యక్తం చేశారు. తేజస్విని కి తల్లిదండ్రులు బొట్టుసూర్యనారాయణ, సువర్ణ, పునీతు వారి కుటుంబం పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

## వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుమ్మతి హనుమంతరెడ్డి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుమ్మతి హనుమంతరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన హనుమంతరెడ్డి గతంలో ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆ తర్వాత విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. తాజాగా మరోసారి ఆయన్ను విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. తనపై నమ్మకం ఉంచి నియమించినందుకు వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డిలకు కుమ్మతి హనుమంతరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థి సమస్యలపై పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

# గోవింద నామస్మరణతో వైభవంగా రథోత్సవం

**తాడిమర్రి , మేజర్ న్యూస్** శ్రీ లక్ష్మీ తారక చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా శనివారం రథోత్సవాన్ని వైభవంగా నిర్వహిం చారు. అందంగా అలంకరించిన రథోత్సవంలో శ్రీదేవి. భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఉత్సవ విగ్రహాల నుంచి గోవింద నామస్మరణ తో స్వామివారి రథోత్సవాన్ని భక్తులు లాగారు ఈ సందర్భంగా గోవిందా గోవిందా అంటూ భక్తులు రథోత్సవాన్ని లాగుకుంటూ తాడిమర్రి మెయిన్ బజార్ మీదుగా రథోత్సవం సాగింది ఉదయం మడుగు తెరు ను కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు లాగారు . భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు . మూడు గంటల నుండి ప్రారంభమైన రథోత్సవం కన్నుల పండుగగా రోడ్డుకి ఇరువైపులా వేలాదిమంది భక్తులు స్వామి పలు పుష్పాలు సమర్పించి రథోత్సవ వేడుకలను తిలకించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఏర్పాటుచేసిన సాంస్కృతి కార్యక్రమాలను భక్తులను ఆకట్టుకు న్నాయి . రాత్రి దూలం లాగుడు పోటీలను



ప్రారంభించారు. విజేతలకు చంద్రశేఖర్ రెడ్డి గెలుపొందిన విజేతలకు నగదు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. రథోత్సవం కార్యక్రమ వేడుకల్లో సాంస్కృ తిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేశారు. పలు గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు రథోత్సవ కార్యక్రమాలవేడుకల్లో పాల్గొన్నారు. రథోత్సవ వేడుకల్లో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సి ఐ శ్యాము రావు, ఎస్ ఐ కృష్ణవేణి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఇంటర్ ఫలితాల్లో 'తేజ జూనియర్ కళాశాల ప్రభంజనం

**-991 మార్కులతో స్టేట్ టాపర్‌గా నిలిచిన రమ్య**
**-ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో మార్కుల పంట**
**-విద్యార్థులకు కళాశాల యాజమాన్యం అభినందనలు**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ఇంటర్మీడియట్ ఫలితాల్లో అనంతపురంలో ఉన్న తేజ జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించింది. రాష్ట్ర స్థాయిలో మార్కుల పంట పండించి సత్తా చాటింది. బైపీసీ విభాగంలో స్టేట్ టాపర్‌ను అందించింది. శనివారం ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదల అయ్యాయి. సీనియర్ ఇంటర్‌లో రమ్య 991 మార్కులు సాధించింది. విజయలక్ష్మి (987), ఫాతిమా సుమయా (986), నవనీద్ కృష్ణ (986), మానస (984), వినుత (983) మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో రేష్మవి (435), కృష్ణ చైతన్య (430), నవనీత (430), అక్షర (429), ప్రజ్ఞ రెడ్డి (427) మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో కీర్తిశ్రీ (465), షమీరా (465), ఇందువర్ధన్ రెడ్డి (464), నారాయణరెడ్డి (464), లోహిత్ రెడ్డి (463), నితిన్ (463), సతీష్‌రెడ్డి (462), వరుణ్ సందేశ్ (462), హరిప్రియ రెడ్డి (462), చంద్రపోర్ణమి (462), ఎం.కావ్య (462), యశ్వంత్‌రెడ్డి (461), పూజితరెడ్డి (460), హేమంత్‌కుమార్ (460) ,రాకేష్ (460) మార్కులు సాధించారు. ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను తేజ జూనియర్ కళాశాల యాజమాన్యం అభినందించింది. శనివారం సాయంత్రం కళాశాలలో విద్యార్థులు, అధ్యాపక బృందంతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా తేజ విద్యాసంస్థల డైరెక్టర్ తేజేశ్వర్ రెడ్డి,




చైర్‌పర్సన్ ఉమాదేవి మాట్లాడుతూ.. కళాశాల స్థాపించిన రెండేళ్లలోనే తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల కృషి, నిష్ణాతులైన అధ్యాపకుల బోధన కారణంగానే తమ కళాశాలకు ఇంతటి విజయం సాధ్యమైందన్నారు. భవిష్యత్‌లోనూ మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. తమ కళాశాలపై నమ్మకం ఉంచిన విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ఇంతటి విజయాలకు సహకరించిన అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ సాయి చైతన్య,నేత్ర వాణి ,కోఆర్డినేటర్స్ రాజశేఖర్ రెడ్డి,సోమశేఖర రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో

# శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**



ఏపీ ఇంటర్ ఫలితాల్లో అనంతపురం శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఫస్టియర్ ఎంపీసీ విభాగంలో షేక్ ఫిర్దోస్ 466/470 సాధించగా, బైపీసీ విభాగంలో అనన్య శౌరి, ఖుర్షియా తహసీన్ లు 435/440 సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంకా ఎంపీసీ విభాగంలో 460 మార్కులకు పైగా 18 మంది విద్యార్థులు, బైపీసీ విభాగంలో 430 మార్కులకు పైగా 9 మంది విద్యార్థులు సాధించారు.

ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఏజీఎమ్ మురళీకృష్ణ, డీన్ ప్రసాద్ శర్మగారు, ప్రిన్సిపాల్స్ దుర్గేష్, కిషోర్ విద్యార్థులకు, అధ్యాపక బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# వైభవంగా శ్రీ తిమ్మదాసుల స్వామి 30వ ఆరాధన, త్యాగానంద స్వాముల వారి 5వ ఆరాధన

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్వస్తిశ్రీ విశ్వవసు నామ సంవత్సరం చైత్ర పూర్ణిమ శనివారం ఉదయం గణపతి పూజ నిర్వహించి, శ్రీ వెలిగొండ సిద్దేశ్వర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ గురు మహా లింగప్ప స్వామి వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎర్రగుడి కొట్టాల గ్రామ ప్రజలు, భక్తాదులచే శ్రీ భగళాముఖీ అమ్మవారి పూజా కార్యక్రమం, అలాగే భిక్షాటన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. అనంతరం గంగపూజ గావించుకొని నంది కోలాటాలతో పురంతర ఖడ్గములు చెప్పుకుంటూ శ్రీ వెలిగొండ సిద్దేశ్వర స్వామి మఠం నుండి తెచ్చిన తీర్థమును తీసుకొని రావడం జరిగింది. ఎర్రగుడి కొట్టాల ప్రజలు, భక్తు లతో కలిసి సాయంత్రం పూలతో అలంకరించిన రథంలో స్వామివారి చిత్రపటం నుంచి, బలి అన్నం వేసిన తర్వాత గ్రామ ప్రజలు భక్తులు కలిసి రథమును పురవీధుల గుండా లాగడం జరిగింది. రాత్రి 8 గంటలకు శ్రీ వెలిగొండ సిద్దేశ్వర స్వామి మఠం పీఠాధిపతి అయిన గురు





మహా లింగప్ప స్వామి వారికి గురుపూజ కార్యక్రమం నిర్వహించి, వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 13వ తేదీ ఆదివారం ఉదయం శ్రీ భగళాముఖీ అమ్మవారి పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం తీర్థప్రసాద కార్యక్రమం నిర్వహించబడునని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన వడ్డెర సాయి వీణ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల పరిధిలోని శీనప్పల్లి గ్రామానికి చెందిన వడ్డే రవి కుమార్తె వడ్డెర ఆణిముత్యం సాయి వీణ ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటింది. శనివారం వెలువడిన ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో 470 కి గాను 462 మార్కులు సాధించి విజయవాడలోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో చదువుతున్న ఈ చదువుల తల్లి క్యాంపస్ లోనే మొదటి స్థానం వచ్చినట్లు తల్లిదండ్రులు తెలియజేశారు. తమ కుమార్తె ప్రతిభకు ఇది ఒక నిదర్శనం అని తల్లిదండరులిద్దరూ సంతోషపడ్డారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా సాయి వీణను ప్రశంసిస్తున్నారు. ఇంతటి ఘన విజయం సాధించిన వీణను తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్, తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ పల్లపు మహేంద్రలు అభినందించారు.



# క్యాన్సర్ బాధిత మహిళకు నిమ్మల శ్రీధర్ ఆర్థిక చేయూత

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** క్యాన్సర్ వ్యాధి బాధితురాలికి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నిమ్మల శ్రీధర్ ఆర్థిక చేయూత చేశారు. పట్టణంలోని శివాలయం కాలనీలో నివాసం వున్నా చేనేత కార్మికుడు కురాకుల ఆదినారాయణ భార్య కురాకుల ఆదిలక్ష్మి (43) గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతోంది. ఈ విషయం తెలుసుకున్న మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో శివాలయం కాలనీలోని మరికొంత మంది నేత కార్మికులు కలసి 27వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. మాజీ వార్డ్ మెంబర్ నిమ్మల కృష్ణమూర్తి, ధర్మవరం ఆది, వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, త్యాగరాజు ,శీన, కట్టా బ్రదర్స్, మహేష్, వాసు, శ్రీశైలం చంద్ర, పాండు, ప్రసాద్, వెంకట రమణ, ఆది, ఏ కృష్ణ మూర్తి లు బాధిత కుటుంబం నివాసానికి వెళ్లి 27వేల రూపాయలు నగదును అందజేసి వారికి కుటుంబానికి భవిష్యత్తులో పార్టీ అండగా ఉంటుందని, అలాగే ప్రభుత్వపరంగా సాయం అందేవిధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి...

**రామగిరి మేజర్ న్యూస్:** పవనసుతుడు ఆంజనేయుడు జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతిని జరుపుకున్నారు. దేవాలయం భక్తులతో కిటకిటలాడిందిజై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ భక్తులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు రామకీర్తనలతో భజనలు చేశారు.



# ఇంటర్ ఫలితాలలో కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ కనబరిచినారు. ఈ సందర్భంగా కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎ.నాగసత్య మాట్లాడుతూ





ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 40 మంది విద్యార్థులు హాజరు కాగా 34 విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారు. 85% శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.జి. శిల్ప 500 మార్కులకు గాను 472మార్కులు సాధించి ప్రథమస్థానం లో నిలిచింది. ఆర్ . రూన్ని 467 మార్కులు తో ద్వితీయ స్థానంలో నిలిచింది .ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలకు 29 మంది విద్యార్థినిలు హాజరు కాగా 22 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణతా శాతం 76%.వీరిలో టీ.సృజన 906/1000 మార్కులతో మొదటి స్థానం లో నిలిచింది. జి. మనీషా 901 మార్కులు సాధించి ద్వితీయ స్థానం లో నిలిచింది అని ప్రిన్సిపల్ నాగ సత్య తెలిపారు.

# వర్షానికి దెబ్బతిన్న కాకర పంట

**పరిశీలించిన ఉద్యాన అధికారి**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని మోపిడి గ్రామానికి చెందిన రైతు రామాంజనేయులు పందిరి మీద సాగుచేసిన కాకర పంట వర్షానికి పూర్తిగా దెబ్బ తినింది. జిల్లా ఉద్యాన అధికారి ఫిరోజ్ ఖాన్ దెబ్బతిన్న కాకర పంటను శనివారం సాయంత్రం క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో కూడిన ఈదురు గాలులకు పంట మొత్తం నేలమట్టమైందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. దెబ్బతిన్న పంటను పరిశీలించిన జిల్లా ఉద్యాన అధికారి ఫిరోజ్ ఖాన్ నష్ట నివేదికను ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూక్ష్మ సాగు నీటి పథక సంచాలకులు రఘునాథ్ రెడ్డి, ఉరవకొండ ఉద్యాన అధికారి నెట్టికంటయ్య, సచివాలయ గ్రామ వ్యవసాయ సహాయకురాలు పరిమళ పాల్గొన్నారు.



## అంబేద్కర్ గురుకుల పాఠశాలలో భారత్ స్కౌట్ యూనిట్ల ప్రారంభం..



రొళ్ల మేజర్ న్యూస్:మండల పరిధిలో గల డాక్టర్,బి.ఆర్,అంబేద్కర్ గురుకుల పాఠశాలలో భారత్ స్కౌట్ యూనిట్లు ప్రారంభించినట్లు గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపల్ తెలిపారు భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన పీఎం,ప్రైమ్ మినిస్టర్ స్కూల్ రైసింగ్ ఫర్ ఇండియా అను స్కీం లో భాగంగా రాష్ట్రంలో మొదటి విడత ఆరు వందలకు పైగా భారత్ స్కౌట్ గైడ్ ను ప్రవేశపెట్టినట్టు అయన వివరించారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయండి

కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఈ నెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాంప్రసాద్ నాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ దళిత, గిరిజనులు పెద్ద ఎత్తున ఘనంగా జరుపుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ ఆశయాలను ఆలోచనను ఆయన మహోనీయుడు రాజ్యాంగంలో హక్కులను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థా యిలో కొనసాగిం చాలని ఇప్పటికే కొన్ని చోట్ల లైంగిక దాడులు కులాలకు చిన్నచూపు చూసు దళిత గిరిజ నల పైన దాడులు ఉద్యోగస్తులపైన ఒత్తిడిలో మహిళల పైన రక్షణ లేకుండా అంతరానితనానికి ఇలాంటి పై చైతన్యం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన కృషిని ముందుకు కొనసా గించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హక్కులను కాపాడాలని జయం తిని విజయవంతం చేయాలన్నారు.

## ఇంటర్‌లో మెరిసిన విద్యా కుసుమం




నల్లచెరువు , మేజర్ న్యూస్ : ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ మీడియట్ ఫలితాల్లో నల్లచెరువు మండలం కు చెందిన రాయల సుమలత, చంద్ర మోహన్ నాయుడు ల కుమార్తె రాయల పూజిత చౌదరి 982 మార్కులు సాధించారు. విద్యార్ధిని పూజిత చంద్రగిరి సమీపంలో గల నారాయణ జూనియర్ కాలేజ్ యందు విద్యను అభ్యశించారు. అమ్మ, నాన్నల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల సహకారం తోడ్పాటు ఇచ్చిందని, ఉన్నత స్థానాలకు వెళ్లి తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకుని రావడమే తమ లక్ష్యం అన్నారు. ఫలితాల్లో ఉత్తమ ఉత్తీర్ణత సాధించిన రాయల పూజితను తల్లిదం డ్రుల తోపాటు గ్రామస్తుల పలువురు అభినందనలు తెలిపారు.

## ఇంటర్‌లో స్టేట్ ర్యాంకులు సాధించిన స్పేస్ కళాశాల విద్యార్థులు

### - విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్



కదిరి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఇంటర్మీడియట్ ఫలితాలలో కదిరి పట్టణ సమీపంలోని కుమ్మరవాండ్లపల్లిలో ఉన్న స్పేస్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి మరోసారి సత్తా చాటారు. ప్రతి సంవత్సరం స్పేస్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధిస్తూ తమ సత్తా చాటుతున్నారు. ఇంటర్ సెకండ్ ఎంపీసీలో సి. సంతోష్ 989/1000, ఎంఎస్ సానియా 998/1000 మార్కులు, రాఫియా ఫిరోజ్ 982/1000, పి. మహేష్ 981/1000, ఎం.ఎస్ ఫిరోజ్ 976/1000, జి. వేదాంత్ 972/1000 మార్కులు సాధించారు. సెకండ్ బైపీసీలో



యం.దినేష్ 976/1000, టి.ఎస్. కౌసర్ 967/1000లు, యస్. అలీసా 946/1000, సాయికుమార్ నాయక్ 943/1000 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ సీఈసీలో కె.సుహానా 856/1000, లోకేష్ 836/1000, బల్కిష్ 828/1000 మార్కులు, అభిషేర్‌రామ్ 822/1000లతో ఉత్తీర్ణత సాధించారు. ఫస్ట్ ఎంపీసీలో బి. నాదియా 465/470, తాహిద్ 464/470, పాజిల్ 454/470, నదీమ్ 454/470, సంగీత 453/470, బాబ్‌జాన్ 452/470, సమీరా 450/470, ఫస్ట్ బైపీసీలో పారిహా అంజుమ్ 424/440, సాధియా సుల్తానా 421/440, ఫస్ట్ సీఈసీలో మదిహా 472/500, సాఫియా 452/550 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, ఉత్తమ బోధన చేసిన అధ్యాపకులను ప్రిన్సిపాల్, కళాశాల చైర్మన్‌లు అభినందనలు తెలిపారు.



## ఇంటర్ ఫలితాలలో "బ్లూమూన్" విద్యార్థుల ప్రభంజనం



- స్టేట్ ర్యాంకులు సాధించి సత్తా చాటిన విద్యార్థులు
- బైపిసి, సీఈసీ ప్రథమ, ద్వితీయ సంవత్సరా ఫలితాలలో స్టేట్ ర్యాంకులు
- టౌన్ మొదటి స్థానంలో నిలిచిన బ్లూ మూన్ విద్యార్థులు
- విద్యార్థులను అభినందించిన విద్యాసంస్థల అధినేత మంచి శివశంకర్








**కదిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంట ర్మీడియట్ ఫలితాలలో కదిరి పట్టణ సమీపంలోని కుటాగుళ్ల వద్దనున్న బ్లూ మూన్ ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. స్టేట్ ర్యాంకులు సాధించి విద్యార్థులు సత్తా చాటారు. బైపీసీ, సిఈసి ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో తేజ వర్ధన్, పి. సభహత్ ఎం. నికిత భాయి స్టేట్ ర్యాంకులు సాధించారు. ఎంపీసీ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో కదిరి టౌన్ మొదటి స్థానంలో మరోసారి బ్లూ మూన్ విద్యార్థులు నిలిచారు. వారిలో ఎన్. భువ నేష్, ఆర్ ,మైథిలి. ఎన్ .తేజస్విని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టౌన్ మొదటి స్థానాల్లో నిలిచారు. ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో సభహత్ 1000 మార్కులకు గాను 985, బుస ఫిర్దోస్ 952, ఎస్ కె అఫ్రా,931, రెడ్డి మన్విత 923, టి. నందిని 916 మార్కులు సాధించారు. ఎంపీసీ విభా గంలో ఆర్ మైథిలి 1000 మార్కులకు గాను 963, ఎన్ తేజస్విని 960, ఎం సాయి చరివిత 956, సిహబ 951, మేఘన 938, సానియా సాదిక్ 928 ఎం సంధాని 927, ఎస్.సాని యా 924, సి ఈ సి విభాగంలో ఎం. నికిత భాయి 1000 మార్కులకు గాను 964, పిఎస్ నాజియా 947, ఎస్ శ్రీలత 939 ఎస్దాని 934, మందా కిని 924 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సర బైపిసి విభాగంలో ఎస్ అఖిల 440 మార్కులకు గాను 411,అప్పు మహిన్ 403, సారా సృజన్ భాయ్ 396, రియా పరహిన్ 394 ఎంపీసీ విభాగం లో భువనేష్ 470 మార్కుల కు గాను 461, సాయి లహరి 452, కే. మోక్ష 449, రెడ్డి షాకీర్ 444 మార్కులు సాధించారు. సిఈసి విభాగంలో 500 మార్కులకు గాను తేజ వర్ధన్ 475,అజీజ 431, నిక్షయ్ 408 మార్కులు సాధించి సత్తా చాటారు. ప్రథమ, ద్వితీయ సంవత్స రాల అన్ని గ్రూపులలో అద్భుతమైన ప్రతిభ కనబరి చి మెరుగైన ఫలితాలు సాధిం చారు. ప్రథమ, ద్వితీయ సంవత్స రాల విద్యార్థులు ఇంటర్మీ డియట్ ఫలితాలలో మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల బ్లూ మూన్ విద్యాసంస్థల అధినేత ఎం శివశంకర్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను మెరుగైన ఫలితాలు సాధిం చేందుకు కృషిచేసిన ప్రిన్సిపాల్ మనోహర్ రెడ్డి, అధ్యాపకులను అభినందించారు.

## నేటి నుంచి రత్నగిరి మహాలక్ష్మి అమ్మవారి ఉత్సవాలు..



రొళ్ల మేజర్ న్యూస్:రొళ్ల మండల పరిధిలోగల రత్నగిరి గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొల్లాపురి మహాలక్ష్మి అమ్మవారి బ్రహ్మోత్సవాలు నేటి నుండి అనగా ఈనెల13,నుండి 21వ తేదీ వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పెద్దలు గ్రామస్తులు తెలియజేశారు. మొదటి రోజు13,న,మహాలక్ష్మి అమ్మవారి జలధి కార్యక్రమం రెండవ రోజు14,న బ్రహ్మరథోత్స వం మూడవరోజు,15,న వసంతోత్సవం,16,నుండి19వ తేదీ వరకు పలు రకముల పుష్పాలతో అమ్మవారికి అలంకరణ ప్రత్యేక పూజ జరుపబడును. 20,న,పోతుల రాజా కార్యక్రమం 21,న బందారు కార్యక్రమ పూజతో పాటు తదితర కార్యక్రమాలు నిర్వహించబడును. ఈ ఉత్సవ బ్రహ్మోత్సవాలకు నియోజకవర్గంలోని భక్తాదులు మరియు ఇతర ప్రాంతాల భక్తులు ఆలయానికి విచ్చేసి అమ్మవారి ఆశీర్వాదంతో పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలలో మరియు ఉత్సవాలలో పాల్గొని మహాలక్ష్మి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ తెలిపారు.

## అత్యంత ఉత్తమ ప్రతిభ కనబరచిన కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు



అగళి మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినిలు 88 శాతం ఉత్తీర్ణత సాధించి నట్లు ఎస్ఓ నాగరత్నమ్మ తెలి పారు. ఎం పి హెచ్ డబ్ల్యు గ్రూపులో మొదటి సంవత్సరం ప్రథమ స్థానం శిల్ప 475/500, మార్కులు, ద్వితీయ స్థానం కల్పన శ్రీ 469/500 మార్కులు, తృతీయ స్థానం కవిత 450/500 మార్కులు సాధించ గా మొత్తం 34 మంది విద్యార్థినీ లకు గాను 31 మంది ఉత్తీర్ణులై 88 శాతంతో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. రెండవ సంవత్సరంలో ప్రథమ స్థానం ఎం.కావ్య 925/1000 మార్కులు, ద్వితీయ స్థానంలో సి.వర్ష 909/1000 మార్కులు, తృతీయ స్థానంలో ఈ.రోజా805/1000 మార్కులు సాధించగా మొత్తం 24 మంది విద్యార్థినీలకు గాను 21 మంది ఉత్తీర్ణులై 88 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్ ఓ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలను ఎస్ఓ. కస్తూరిబా గాంధీ పాఠశాల టీచర్లు సిబ్బంది అభినందించారు.

## కనుమ మారెమ్మ జాతర ఉత్సవాలకు భక్తాదులకు ప్రత్యేక ఆహ్వానం..

మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో ఈనెల 14వ తేదీ నుండి 19వ తేదీ వరకు కనుమ మారెమ్మ ఉత్సవ బ్రహ్మోత్సవాలు కనుల విందుగా నిర్వహించబడును దాదాపుగా 10 సంవత్సరాల క్రితం నిర్వహించిన ఈ ఉత్సవాలను మరల ఇప్పుడు నిర్వహించడం జరుగుతున్నది ఈ అమ్మవారి ఉత్సవాలకు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని వైభవంగా నిర్వహించే ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని కనుమ మారెమ్మ అమ్మవారి కృపా కటాక్షాలు పొందాలని మరియు జాతర ఉత్సవాలకు విచ్చేసిన భక్తులందరికీ విందు భోజనాలు నిర్వహించబడును. ఈ సందర్భంగా..మడకశిర నియోజకవర్గంలో గల భక్తాదులతోపాటు



ఆంధ్ర కర్ణాటక తదితర రాష్ట్రాల భక్తాదులు కూడా ప్రతి ఒక్కరూ విచ్చేసి జాతర ఉత్సవాల్లో పాల్గొనవలసిందిగా ప్రత్యేకంగా ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నామని మడకశిర పట్టణ వాసులు కనుమ మారెమ్మ ఆలయ కమిటీ పెద్దలు సభ్యులు ఆహ్వానం పలికారు.

# టీటీడీ గోశాలపై అసత్య ఆరోపణలు మానుకోండి

## – భూమన వ్యాఖ్యలపై మండిపడ్డ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర మేజర్ న్యూస్: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. అనంతపురం పట్టణంలోని తన నివాసం వద్ద శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత. వైసీపీ ఐదేళ్ల పాలనలో టీటీడీ పవిత్రతను మంటగలిపారని, శ్రీవారి భక్తులు గత వైసీపీ పాలనను అసహ్యించుకున్నారన్నారు. గతంలో .. టీటీడీ గోశాలలో 100 గోవులు మృతిచెందాయని భూమన కరుణాకర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేసి టీటీడీ పవిత్రతను దెబ్బతీయాలనే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. గత వైసిపి పాలనలో . శ్రీవారిని అడ్డుపెట్టుకుని టీటీడీని అడ్డగోలుగా దోచుకుని సంపదను కొల్లగొట్టారన్నారు., రోజుకు వందలాది



టిక్కెట్లను అమ్ముకున్న భూమన కరుణాకర్ రెడ్డి నేడు హిందూధర్మం, సనాతనధర్మం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సూచనలు సలహాల మేరకు ప్రస్తుత టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు టీటీడీ భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నామని ఆయన తెలిపారు.భూమన ప్రెస్ మీట్ లో చూపించిన మృతిచెందిన గోవుల ఫోటోలు టీటీడీ గోశాలకు చెందినవి కావన్నారు. భూమన వ్యాఖ్యలపై తిరుమల పోలీస్ స్టేషన్లో తొందర్లోనే ఫిర్యాదు చేస్తున్నామన్నారు. నిన్న ప్రెస్ మీట్ పెట్టి, ఆ వీడియోను ఈరోజు భూమున ఎందుకు డిలీట్ చేశారో చెప్పాలని, టీటీడీ గోశాలలో ఆవులు చనిపోయిన విషయాన్ని భూమన నిరూపిస్తే టీటీడీ మెంబర్ పదవి, మడకశిర శాసనసభ్యుల పదవికి రాజీనామా చేస్తానని ఆయన తెలిపారు....నిరూపించలేకపోతే భూమన రాజకీయ సన్యాసం చేస్తారా అని ఆయన ప్రశ్నించారు.వైసీపీ నాయకులు టీటీడీపై చేస్తున్న ఆరోపణలు, అసత్య ప్రచారాలను నమ్మే పరిస్థితుల్లో టీటీడీ భక్తులు లేరని ఆయన తెలిపారు.. సీఎం .చంద్రబాబు నాయుడు అన్ని కుల మతాలను గౌరవిస్తారని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు.

# చౌడేశ్వరి దేవి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవి బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. అమ్మవారి ఉత్సవాలలో భాగంగా మొద టి రోజు ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో కుంభ కూడు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చీకిరేవులపల్లి కి చెందిన తోగటవీర కుటుంబ సభ్యులు జొన్నలుతో తయారు చేసిన కూడును అమ్మవారి ఆలయం ఎదుట రాసిగా పోసి పసుపు, కుంకుమలు చల్లి వివిధ రకాల పూలుతో ప్రత్యేకంగా అలంకరించారు.ఈ ఏడాది కుంభకూడు ఉత్సవం శనివారం రావడంతో 12 గంటల పైన కార్యక్రమం మంగళ వాయిద్యాల నడుమ కొనసాగింది. కుంభం పై పూలు కుచ్చును ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి ఆనవాయితీగా జంతు బలి దానం చేశారు. అనంతరం పూలు కుచ్చు, కుంభ కూడు కోసం భక్తులు పోటీపడి ఎగబడి కుంభ కూడును తీసుకెళ్లారు.కుంభ కూడును తీసుకెళ్లి ఇండ్ల పైన, పంటలు పైన, జంతువుల పై వేయడం వల్ల మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. కుంభ కూడు కార్యక్రమానికి మండలం లో నలుమూలల నుంచే కాక కర్ణాటక నుంచి భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయం ఎదుట యువకులు, పెద్దలు, చిన్నలు అందరూ కోలాటం భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి, పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. నేడు శీతిరెడ్డి పల్లి గ్రామస్తులు ఆధ్వ ర్యంలో ఉయ్యాల సేవ కార్యక్రమం నిర్వహిస్తారు.

# వైభవంగా శ్రీలక్ష్మీ నిడిమామిడమ్మ దేవి 38వ వార్షికోత్సవం

## – హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.



మడకశిర మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గౌడన్న హల్లి పంచాయితీ జమ్మానిపల్లి గ్రామం లో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీ నిడిమామిడమ్మ దేవి 38వ వార్షికోత్సవ కార్యక్రమం గ్రామ పెద్దలు ఘనంగా నిర్వహించారు. తొలుతగా ఆలయ అర్చకులు అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. అనంతరం ఆయన అమ్మవారికి ఆలయ అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ లక్ష్మీ నారాయణ, డాక్టర్ అధ్యక్షులు కృష్ణ మూర్తి, నాయకుల్ను, గౌడన హల్లి, జ మ్మా ని పల్లి, తురకవాండ్ల పల్లి గ్రామాల ప్రజలు, భక్తాదులు స్థానిక టీడీపీ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో అంబేద్కర్ గురుకుల కళాశాలల విద్యార్థుల ప్రతిభ

## – జూనియర్ ఇంటర్‌లో 90.32శాతం, సీనియర్ ఇంటర్‌లో 96.80శాతం ఉత్తీర్ణత – ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ కె.జయలక్ష్మి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ఉమ్మడి అనంతపురము జిల్లా డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఇంటర్మీడియెట్ బోర్డు శనివారం విడుదల చేసిన ఫలితాల్లో అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జూనియర్, సీనియర్ ఇంటర్ చదివిన విద్యార్థుల ఉత్తీర్ణత, మెరుగైన మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలను ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ కె.జయలక్ష్మి వెల్లడించారు. ఉమ్మడి అనంతపురము జిల్లాలో 13 జూనియర్ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను జూనియర్ ఇంటర్‌లో 909 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 821 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, 88 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని, 90.32 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని కో ఆర్డినేటర్ తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో 750 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 726 మంది ఉత్తీర్ణత సాధించగా, 24 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని, 96.80 శాతం ఉత్తీర్ణత సాధించారని కో ఆర్డినేటర్ తెలిపారు. ఉమ్మడి అనంతపురము జిల్లాలోని సీనియర్ ఇంటర్ లో కురుగుంట, బ్రహ్మసముద్రం, ఉరవకొండ, కనేకల్లు, బి.పప్పూరు కాలసముద్రం పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మిగిలిన నాలుగు కళాశాలలు 97శాతం ఉత్తీర్ణత సాధించాయని, కణేకల్లు కళాశాల మొదటి,ద్వితీయ సంవత్సరంలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని కన్వీకనర్ తెలిపారు. ఫలితాలల్లో కురుగుంట జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం బైపీసీ విద్యార్థిని ఎస్.గిరిష్మ 1000/985 మార్కులు సాధించి టాపర్‌గా నిలవగా, ఎంపీసీ విద్యార్థిని డి.రమణి 1000/982 మార్కులు సాధించి సత్తా చాటారు.సీఈసీలో ఎం.సుచరిత 1000/957 మార్కులు, హెచ్ఈసీలో బ్రహ్మసముద్రం కళాశాల విద్యార్థిని హసిని 1000/849 మార్కులు సాధించింది. జూనియర్ ఇంటర్‌లో కురుగుంటల కళాశాలలో ఎంపీసీ విద్యార్థిని ఎస్.శర్మిల, తనుశ్రీబాయిలు 470/మార్కులు 460 మార్కులు సాధించారు. అమరాపురం కళాశాల విద్యార్థినిలు ఆర్.నవ్య, సి.అర్చన ఎంపిసీలో 470/460 మార్కులు సాధించారు. జూనియర్ బైపిసిలో జ్యోతిక, అమృతలు 450/429 మార్కులు సాధించారని, సీఈసిలో డి.నర్మద 500/481 మార్కులు, హెచ్ఈసీలో 500/445 మార్కులు సాధించి సత్తాచాటి అంబేద్కర్ గురుకుల పాఠశాలలకు మంచి పేరు తీసుకువచ్చారన్నారు. ఇంతటి ఫలితాలు సాధించడానికి కృషి చేసిన కళాశాలల ప్రిన్సిపల్స్, లెక్చరర్లు, విద్యార్థుల తల్లితండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి






# విజయవాడలో సత్తా చాటిన కదిరి విద్యార్థులు

## – ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు

**కదిరి టౌన్, మేజర్‌న్యూస్ :** కదిరి పట్టణానికి చెందిన విద్యార్థులు విద్యలో సత్తా చాటుతూ కదిరికి మంచి పేరు సాధించి పెట్టడం జరుగుతోంది. శనివారం ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాలలో కదిరి విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం జరిగింది. విజయవాడలోని శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమిలో కదిరి పట్టణానికి చెందిన విద్యార్థినులు మొదటి సంవత్సరం బైపీసీ చదువుతున్నారు. పట్టణానికి చెందిన వి.ఎస్.అస్ర తస్నీమ్ 422/440, తుమ్మల షేక్ ఆఫియా 416/440, కసాబ్ అఫ్రా 414 /440, బి.మల్లిక 407/440, ఎస్.కె. సబా తబసుమ్ 362/440 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. కదిరి విద్యార్థినులు ఉత్తమ మార్కుల సాధించడంపై తల్లిదండ్రులతో పాటు శ్రయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.




# ముస్లిం సమాజంపై కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోంది

**-ప్రజాస్వామ్యవాదులు మానవతావాదులు ఐక్యంగా పోరాడుదాం**
**-కూటమి ప్రభుత్వ కుట్రాలను తిప్పికొడదాం**
**-అనంతలో ఈ నెల 13న నిర్వహించే భారీ ర్యాలీని విజయవంతం చేద్దాం**
**-నగరంలోని ప్రెస్ క్లబ్ లో యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం**




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ముస్లిం సమాజంపై కుట్రలు చేస్తోందని యునైటెడ్ జేఏసీ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా నగరంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం సాయంత్రం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా సిపిఐ జాఫర్, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, రాష్ట్ర మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, సైఫుల్ల బెగ్, రహంతుల్లా, నియాజ్ అహమ్మద్, వేముల నదీం లు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుసటి క్షణం నుంచే ముస్లింలను వేధింపులకు గురి చేస్తోందని తెలియజేశారు. వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకించాల్సిన తెలుగుదేశం పార్టీ ఎంపీలు దానికి అనుకూలంగా ఓటు వేసి ముస్లిం సమాజానికి వెన్నుపోటు పొడిచారన్నారు. కేంద్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ వారికి మద్దతుగా ఉన్న తెలుగుదేశం పార్టీ వ్యతిరేకంగా ఓటు వేయకుండా వారికి అనుకూలంగా వేసి ముస్లిం సమాజాన్ని వారు తీరని అన్యాయం చేశారన్నారు. వారి కుట్రలను తిప్పి కొట్టేందుకు ప్రజాస్వామ్యవాదులు మానవతావాదులు పెద్ద ఎత్తున ఐక్యం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అనేక అంశాలలో ముస్లింలను టార్గెట్ చేస్తూ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇందులో భాగంగా త్రిబుల్ తలాక్, అజాన్ కు మైక్ లను తీసివేయడం, అదేవిధంగా రోడ్లపై నమాజు చేసుకునేందుకు అనుమతి అందించకపోవడం, మసీదులపై దాడి, వంటి అనేక చర్యలు జరిగాయన్నారు. దీంతో ముస్లింలను కేంద్రంగా చేసుకొని వారు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర అన్యాయమని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 13వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు అనంతపురం నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు భారీ ర్యాలీని నిర్వహిస్తున్నామని ర్యాలీని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. మానవతావాదులు ప్రజాస్వామ్యవాదులు కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఇందులో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఐదేళ్లపాటు శ్రీవారిని

# నిలువునా దోచుకున్న భూమన, వైవి సుబ్బారెడ్డి

**గోశాలపై భూమన చేసిన అసత్య ఆరోపణలతో శ్రీవారి భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి..**




**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** గత ఐదేళ్లపాటు భూమన వైవి సుబ్బారెడ్డి శ్రీవారిని నిలువున దోచుకున్నారని.. గోశాలపై భూమన చేసిన అసత్య ఆరోపణలతో శ్రీవారి భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అనంతపురము జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిది ఆలం నరసానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మీడియా ఇంచార్జ్ కూచి హరి, ఏపి కురుబ రాష్ట్ర సాధికార సభ్యులు కురుబ నారాయణస్వామి లతో కలిసి మాట్లాడారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో తిరుమల పవిత్రతను మంటగలిపారని, శ్రీవారి భక్తులు వైసీపీ ప్రభుత్వ పాలనను అసహ్యించుకున్నారని, టీటీడీ గోశాలలో 100 గోవులు మృతి చెందాయని భూమన కరుణాకర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేసి టీటీడీ పవిత్రతను మళ్ళీ దెబ్బతీయాలనే ప్రయత్నం చేయడం శ్రీవారి భక్తులను అవమానించడమే అవుతుందని ధ్వజమెత్తారు. శ్రీవారిని అడ్డుపెట్టుకుని టీటీడీని అడ్డగోలుగా దోచుకుని, శ్రీవారి సంపదను కొల్లగొట్టి, రోజుకు వందలాది టిక్కెట్లను అమ్ముకుని, ఎర్రచందనం కూడా స్మగ్లింగ్ చేసిన భూమన కరుణాకర్ రెడ్డి నేడు హిందూధర్మం, సనాతనధర్మం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భ్రష్టు పట్టించి, ఏటీఎంలా వాడుకొని, చివరకు భక్తులు పరమ పవిత్రంగా భావించే లడ్డు తయారీలో కూడా కల్తీ నెయ్యి నెయ్యిని వాడి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారు. తిరుమల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైసిపి ప్రభుత్వ హయంలో అక్రమాలు జరిగాయి. తిరుమల పవిత్రత మంట గలిసింది. సామాన్య భక్తులను గాలికొదిలి వీఐపీ సేవలో తరించారు. బ్రేక్ దర్శనాలను కూడా అమ్ముకున్న ఘనత వైసిపి ప్రజా ప్రతినిధులదే అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరుమల దేవస్థానము పవిత్రతను కాపాడటానికి, సామాన్య భక్తులను మెరుగైన సేవలు అందించడానికి అనేక చర్యలు తీసుకుంది. అదే విధంగా వైసిపి ప్రభుత్వ హయంలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టింది. ఈ విచారణ కారణంగా నాడు వైసిపి నాయకులు చేసిన అరాచకాలు బయటకు వస్తున్నాయి. వాటి నుండి దృష్టి మార్చడానికి టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి టిటిడి గోశాలలో గోవులు మృతి చెందాయని దుష్ప్రచారం చేస్తున్నారు. టిటిడి గోశాలలో గోవులు సంరక్షణ కొరకు 260 మందికి పైగా సిబ్బంది పనిచేస్తూ గోశాలలో ఉన్న 2668 గోవులను కంటికి రెప్పలా చూసుకుంటున్నారు. తిరుమలలో వైసిపి హయంలో జరిగిన అక్రమాలను,అపాచారాలను సరిదిద్ది తిరుమల పవిత్రను కూటమి ప్రభుత్వం కాపాడుతుంది. దీనితో కూటమి ప్రభుత్వం కు మంచి పేరు వస్తుండటంతో దానిని చూసి ఓర్వలేక వైసిపి పార్టీ భూమన కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో అనేక కుట్రలు చేస్తుంది. ఆనాడు వైసిపి ప్రభుత్వం వీఐపీ సేవలో తరిస్తే.. నేడు కూటమి ప్రభుత్వం సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తోంది. సర్వ దర్శనం వెళ్ళే భక్తులకు త్వరితగతిన దర్శనం అయ్యే విధంగా అనేక చర్యలు తీసుకుంది. ఉచిత అన్నదానం లో వడ్డించే ఉచిత భోజనం విషయంలో కూడా కక్కుర్తి పడ్డారు. అలాగే ప్రసాదాల విషయంలో కూడా నాణ్యతా ప్రమాణాలు పాటించలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఇవన్నీ మెరుగు పరిచింది. భూమనకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తిరుమలలో సర్వదర్శనం చేసుకొని బయటకు వచ్చిన భక్తులను అడిగితే ఎవరి పాలనలో తిరుమల ఎలా ఉందో తోటి భక్తులే ఆయనకు బుద్ధి చెపుతారు. ప్రెస్ మీట్ పెట్టి, ఆ వీడియోను భూమున ఎందుకు డిలీట్ చేశాడు? టీటీడీ గోశాలలో ఆవులు చనిపోయిన విషయాన్ని భూమన నిరూపించే దమ్ముందా?

వైసీపీ వాళ్లు టీటీడీపై చేస్తున్న ఆరోపణలు, అసత్య ప్రచారాలను భక్తులెవరూ నమ్మవద్దని, వైసీపీ నేతలు చెప్పిన విధంగా టీటీడీలో ఎప్పటికీ జరగవు అన్నారు.

చంద్రబాబు నాయుడు హిందువులతో పాటు ఇతర మతాలకు చెందిన వారిని కూడా అంతే గౌరవిస్తారు, ప్రేమిస్తారు.

గతంలో జగన్మోహన్ రెడ్డి ఏనాడైనా ఒంటిమిట్ట తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రమహొత్సవాలలోనూ, కోదండరామాలయంలో సతీసమేతంగా పట్టువస్త్రాలు సమర్పించాడా? హిందూసాంప్రదాయాలను గౌరవించారా? భూమన వంటి దుర్మార్గులు చేస్తున్న అసత్య ప్రచారాలను శ్రీవారి భక్తులెవరూ నమ్మవద్దని ఈ సందర్భంగా కోరుతున్నాము. ముఖ్యంగా తిరుమల పవిత్రతపై అసత్య ప్రచారాలు చేస్తున్నంటువంటి వైసీపీ నాయకులపై పోలీసులు కేసులు పెట్టి విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

## కల్లుకుంట అంజన్నప్పకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెదేపా నాయకులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కల్లుకుంట అంజనప్పకు గోరంట్ల పట్టణానికి కూటమి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్ మైనార్టీ పార్లమెంట్ కార్యదర్శి షేక్ అజ్మతుల్లాలు కల్లుకుంటలోని ఆయన నివాసనికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో జన్మదినోత్సవాలతో పాటు ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించి, ఘనంగా పూలమాలలు, శాలువాలతో ఆయనను సత్కరించి, ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.


## రైతులకు శాపంగా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు

**- సదస్సులోఏపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్**




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కంపెనీలకు వరంగా మారనుండగా రైతులకు శాపంగా మార నున్నాయని ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు రైతుకు శాపమా...వరమా అన్న అంశంపై ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం సదస్సు జరిగింది. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుల్లో ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. విద్యుత్ ఉత్పిత్తి కేంద్రాల ఏర్పాటు పేరుతో రాష్ట్రంలోని అనంతపురం, కర్నూలు, కడప, ప్రకాశం జిల్లాల పరిధిలో పెద్దఎత్తున భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు సిద్ధమైందని తెలిపారు. 38 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కోసమని 1.90 లక్షల ఎకరాల భూమిని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఇందులో ఆదానికి 75 వేల ఎకరాలు కాగా, అంబానికి 46,555 ఇవ్వాలన్న ప్రతిపాదనలున్నట్టు వివరించారు. ఈ భూములన్నింటినీ లీజుల పేరుతో ఇవ్వనున్నట్టు చెప్పారు. ఏడాదికి ఎకరానికి రూ.30 వేల చొప్పున లీజు ఇవ్వనున్నట్టు ప్రభుత్వం చెబుతోందన్నారు. అయితే ఆ భూములకు ఎటువంటి రక్షణ అన్నది మాత్రం ప్రశ్నార్థకంగానే ఉందని చెప్పారు. లీజుకు తీసుకున్న భూములను కంపెనీలు బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణం పొందుతున్నాయన్నారు. ఒకవేళ కంపెనీలు రుణం చెల్లించకుంటే రైతు భూముల పరిస్థితి ఏమిటన్నది తెలియడం లేదని చెప్పారు. ఇప్పుడు లీజు కుదుర్చుకుంటున్నది 30 సంవత్సరాలకు అని తెలిపారు. 30 సంవత్సరాల తరువాత భూములు వెనక్కి ఇస్తే ఎవరి హద్దులు ఏమిటో కూడా తెలియని స్థితి ఉంటుందని పేర్కొన్నారు. ఇంత పెద్దఎత్తున సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు ద్వారా వచ్చే పర్యావరణ సమస్యలను ప్రభుత్వం పట్టించుకుంటున్న దాఖలాల్లేవని తెలిపారు. ఇప్పటికే ఏర్పాటైన ఎన్‌పికుంటలో చూస్తే స్థానికంగా ఉపాధి లభించిన దాఖలాలుల కూడా లేవన్నది స్పష్టమైందన్నారు. ఏ రకంగా చూసినా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కార్పొరేట్లకు కాసులు కురిపించేవిగా ఉండగా రైతులకు నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎస్ఎం.బాషా, ఎపి రైతు సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు హరి, ఎపి కౌతు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాలరంగయ్య, ఉపాధ్యక్షులు విరూపాక్షి, రాజారాంరెడ్డి, బిహెచ్.రాయుడు, నాయకులు చెన్నారెడ్డి, వలి, సుధాకర్, పోతులయ్య, కదిరప్ప, ఎంకె.వెంకటరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, వెంకి, రాహుల్, , సువర్ణమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి నాట్య మండలికి ఆర్థిక సాయం



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని తరిమెల గ్రామంలోని ఎస్సీ కాలనీలోని శ్రీ పెద్దమ్మ తల్లి నాట్య మండలి వారికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.నాట్యమండలి ఆధ్వర్యంలో పంచ రత్నములు డ్రామా ఉచిత నాటకం ప్రదర్శించనున్నట్లు తెలియజేశారు.కళాకారులకు అండగా నిలిచిన దండు శ్రీనివాసులకు నాట్యమండలి వారు ప్రత్యేక కృతజతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఓబులేసు,సుంకన్న ,రామాంజనేయులు,వెంకటేష్ ,మురళి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ వారికి నరకం చూపిన వైకాపా రాక్షసుల భరతం పడతా..

## – టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే కాలవ



రాయదుర్గం, మేజర్ న్యూస్: ఐదేళ్ల వైకాపా పాలనలో అధికార మదం తో టీడీపీ కుటుంబ సభ్యులకు నరకం చూపిన వైకాపా రాక్షసుల భరతం పడతానని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు తీవ్రంగా హెచ్చరించారు. పార్టీకి కష్టకాలంలో అండగా ఉంటూ... కేసులకు భయపడక వీరోచితంగా పోరాడిన ప్రతి టీడీపీ కార్యకర్తను తప్పక అదుకుంటానని అభయమిచ్చారు. రాయదుర్గం పట్టణంలోని సీతారామాంజనేయ ఫంక్షన్ హాలులో శనివారం నిర్వహించిన టీడీపీ కార్యకర్తలకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్రమ శిక్షణకు మారు పేరుగా నిలుస్తున్న తెలుగుదేశం పార్టీ సమాజం పట్ల కూడా అంతే బాధ్యతాయుతంగా పని చేస్తుందన్నారు.
సాధికార సారధి ఎంపిక ప్రక్రియ ఈనెల 15వ తేదీ నాటికి పూర్తి కావాలని గుర్తు చేశారు. మే నెల 27,28,29 తేదీల్లో కడపలో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహించ బోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరం కలసి విజయవంతం చేద్దామని కాలవ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కన్వీనర్లు, కౌన్సిలర్లు , ఎంపీటీసీలు , వార్డు ఇంచార్జులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో శింగనమల కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ





శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులు ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలోతమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా కేజీబీవీ ప్రిన్సిపాల్ గీతారాణి మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 29 మంది విద్యార్థులు హాజరవగా 21విద్యార్థునీలు ఉత్తీర్ణత సాధించారు. 8 శంది విద్యార్థినీ లు ఫెయిలయ్యారు. 73 శాతం ఉత్తీర్ణత సాధించారు. బి. భూమిక 500 మార్కులకు గాను 455 మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ స్థానం సాధించగా,వి. నక్షత్ర 427 మార్కులతో ద్వితీయ స్థానం సాధించగా,కే. వైష్ణవి 403 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలకు 22 మంది విద్యార్థినీలు హాజరవగా14 మంది విద్యార్థినీలు ఉత్తీర్ణత సాధించారు. 8 మంది విద్యార్థినీలు ఫెయిలయ్యారు. 66 శాతం ఉత్తీర్ణత సాధించారు. వారిలో జె. యము కుమారి 1000 మార్కులకు గాను 877 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా,ఎస్ భవ్య 827 మార్కులు సాధించి ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ గీతారాణి తెలియజేశారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని పాతూరులో ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపు నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనలో నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల మండలంలోని తుమ్మలపెంట గ్రామానికి చెందిన రామ్మోహన్ రెడ్డి, సూర్య ప్రతాపరెడ్డి అనే ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కారు బోల్తా .. ఒకరు మృతి – మరొకరికి తీవ్ర గాయాలు.

పరిగి మేజర్ న్యూస్:కారు బోల్తా పడి ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన పరిగి సమీపంలోని శుక్రవారం తెల్లవారుజామున ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పావగడ శ్రీ శని మహాత్ముని దర్శనం కోసం బెంగళూరు హెబ్బాళ నుండి కారులో వెళుతుండగా శుక్రవారం తెల్లవారుజామున 3: 20నిమిషాలకు పరిగి సిండికేట్ బ్యాంక్ దాటిన తర్వాత మలుపు వద్ద రచ్చకట్ట తగిలి అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదం జరగడానికి శునకాలు అడ్డం రావడంతో అదుపుతప్పి బోల్తా పడింది. వాహనం నడుపుతున్న మనూరు గ్రామానికి చెందిన లక్ష్మీనరసింహ అక్కడికక్కడే మృతి చెందాడు, అదే వాహనంలో ప్రయాణిస్తున్న చిత్తూరు కి చెందిన బాలచంద్రకు తీవ్రంగా గాయాలు తగిలాయి మరో వ్యక్తి విజయకుమార్ క్షేమంగా బయటపడ్డారు.



# లౌకిక వాదులందరూ కలిసికట్టుగా పోరాడుదాం

**– యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతి పత్రాన్ని అందించిన నేతలు**

**– లౌకిక వాదం ప్రశ్నార్థకంగా మారింది – మత ప్రాతిపదికన విడగొట్టేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోంది**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** దేశంలో జరుగుతున్న అనేక పరిణామాలకు లౌకికవాదం ప్రశ్నార్థకంగా మారిందని యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అనంతపురం నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద యునైటెడ్ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం భారత జాతీయ పతాకాన్ని చేత పట్టి ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని లౌకికవాదులు మానవ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు భారత జాతీయ జెండాతో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రదక్షణ నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం దేశంలో లౌకికవాదం ప్రమాదంలో పడిందని లౌకిక వాదాన్ని కాపాడుకునేందుకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతో ఉందని వారు పిలుపునిచ్చారు. ప్రజల ఆస్తులను అదాని అంబానీలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసే లక్ష్యంతో వ్యవహరిస్తోందని దీనిని మానవతావాదులు లౌకికవాదులు పెద్ద ఎత్తున తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

### రేపు అనంతలో భారీ ర్యాలీ

యునైటెడ్ జెఏసి ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ప్రజా సంఘాలు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, కమ్యూనిస్టు వామపక్ష నేతల నేతృత్వంలో మానవతావాదులు మానవ హక్కుల నాయకులు ప్రజాస్వామ్య వాదులతో కలిసి నగరంలో భారీ ర్యాలీని



నిర్వహిస్తున్నట్లు యునైటెడ్ జేఏసీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం పది గంటల సమయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. అన్ని వర్గాల వారు ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో యునైటెడ్ జేఏసీ నాయకులు సిపిఐ జాఫర్, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, సామ్రాట్ మధు మాదిగ, రామాంజనేయులు, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, డిప్యూటీ మేయర్ విజయభాస్కర్ రెడ్డి,, జిల్లా వక్ఫ్ బోర్డ్ మాజీ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఏ కే ఎస్ ఫయాజ్, కార్పొరేటర్ రహంతుల్లా, తరిమెల అబూ సాలెహ, సైఫుల్లా బేగ్ ,వేముల నదీం, ఐఎంఎం భాష, ఖాజా, నియాజ్ అహమ్మద్, ఏ వన్ రఫీ, జావీద్, సిపిఎం వలి, గోల్డ్ భాష, జెడ్పీ షేక్షావలి, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ప్రజలకు శుభవార్త

**– ఐదేళ్ల తరువాత ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి సబ్సిడి రుణాలు మంజూరు**

**–హర్షం వ్యక్తం చేస్తున్న ఎస్సీ ప్రజలు, సంఘాల నాయకులు – ఈనెల 14 నుండి మే 10వ తేదీ వరకు ధరఖాస్తుల రిజిస్ట్రేషన్**

**– మే 11 నుండి 20 వరకు లబ్దిదారుల ఎంపిక పక్రియ –జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి రాధిక**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా ఎస్సీ ప్రజలకు ప్రజలకు శుభవార్త. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా బ్యాంకు లింకేజిలతో స్వయం ఉపాధి సబ్సిడి రుణాలను మంజూరు చేసింది. గత ఆరు సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎలాంటి సబ్సిడి రుణాలు విడుదల చేయకపోవడంతో ఎస్సీ లబ్దిదారులు ఎంతో నిరాశ చెందారు. తమను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని.. మా అభివృద్ధిని అడ్డుకుందని ఎస్సీ ప్రజలు ఓటు ద్వారా వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారు. తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడి రుణాలు మంజూరు చేస్తూ ఎస్సీ ప్రజల ఆర్థిక బలోపేతం దిశగా చర్యలు తీసుకోవడంపై జిల్లా ఎస్సీ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కార్పొరేషన్ ద్వారా అనంతపురము జిల్లాకు మంజూరైన స్వయం ఉపాధి సబ్సిడి యూనిట్లు, ధరఖాస్తు వివరాలు, ఎంపిక విధానంకు సంబంధించిన వివరాలను కార్పొరేషన్ ఈడి రాధిక శనివారం తెలిపారు.

### ఐదు సెక్టార్ల ద్వారా స్వయం ఉపాధి రుణాలు మంజూరు

జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కు ఐదు సెక్టార్ల ద్వారా మొత్తం 823 స్వయం ఉపాధి సబ్సిడి యూనిట్లు మంజూరు కాగా, లబ్దిదారులు లక్ష్యం 851 మందిగాను నిర్దేశించి రూ. 34కోట్లు కేటాయించింది. ఇందులో మొదటి సెక్టారు కింద స్వయం ఉపాధి కింద ఎస్సీ యువతకు సబ్సిడి యూనిట్లు 151 కేటాయించగా ఒక్కొ యూనిట్ రూ.3 లక్షలు నిర్ణయించి ప్రభుత్వం రూ.4.16,కోట్లు కేటాయించింది. రెండవ సెక్టారు కింద స్వయం ఉపాధి సబ్సిడి యూనిట్ ఏర్పాటుకు రూ.3 లక్షల నుండి రూ.5 లక్షల వరకు రుణంను నిర్ణయించి 418 యూనిట్లను కేటాయించి రూ.16,05 కోట్లు కేటాయించింది. వాహన సెక్టారులో రూ.3 లక్షల లోపు రుణాల మంజూరుకు 154 యూనిట్లు కేటాయించగా రూ.4.62 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. వాహన సెక్టారులోనే రూ.3లక్షల నుండి రూ.10 లక్షల వరకు రుణాల మంజూరుకు 93 యూనిట్లు కేటాయించి రూ.8.68 కోట్లు మంజూరుచేయగా, వ్యవసాయ రంగంలో రైతుల ప్రయోజనాల కోసం డ్రోన్లను 7 యూనిట్లు కేటాయించగా , ఐదు మంది సభ్యులు ఒక గ్రూపుగా కలిపి మొత్తం 35 మంది లబ్దిదారులకు రూ.70.లక్షలు కేటాయించనుంది. ఇందులో సబ్సిడి యూనిట్లకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 40శాతం సబ్సిడి ఇస్తే, బ్యాంకు రుణం, లబ్దిదారుని వాటా చెల్లించాల్సి ఉంటుంది.

### ఈనెల 14 నుండి మే 10 వరకు సబ్సిడి రుణాల దరఖాస్తుల రిజిస్ట్రేషన్

2025-26 ఆర్థిక సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా బ్యాంకు లింకేజి కింద ఎస్సీ ప్రజలకు మంజూరైన సబ్సిడి రుణాల కోసం ఈనెల 14 నుండి మే 10వ తేది వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని ఈడి.రాధిక తెలిపారు. మే 11 నుండి 20వ తేదీ వరకు యూనిట్లకు లబ్దిదారుల ఎంపిక పక్రియ జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అర్హత కలిగిన ఎస్సీ ప్రజలు రుణాల కోసం హెచ్‌టిటిపీ://ఏపీవోబీఎంఎంఎస్.సీజీజీ.జివోవి.ఇన్ వెబ్ సైట్‌లో నమోదు చేసుకోవాలని ఈడి తెలిపారు.సబ్సిడి రుణం ధరఖాస్తు చేసుకునే ఎస్సీ లబ్దిదారుడు కచ్చితంగా అనంతపురము జిల్లాకు చెందిన వ్యక్తియై ఉండాలని, తప్పనిసరిగా తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డు కలిగి ఉండాలన్నారు. వ ఒక కుటుంబం నుండి ఒక్కరే మాత్రమే సబ్సిడి రుణం పొందాలని, ఉద్యోగులు, విద్యార్థులు సబ్సిడి రుణం పొందుటకు అనర్హులని తెలిపారు. జిల్లాలోని అర్హులైన లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని...ఏవైనా సందేహాలుంటే సెల్ నెం. 7780598624కు కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని ఈడి రాధిక తెలిపారు.

## 17న జిల్లా ఎస్సీ,ఎస్టీ స్పెషల్ గ్రీవెన్స్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఈనెల 17న జిల్లా ఎస్సీ,ఎస్టీ స్పెషల్ గ్రీవెన్స్‌ను జిల్లా కలెక్టరేట్‌లోని రెవిన్యూ భవన్‌లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉదయం 10:గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డి.డి రాధిక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ,ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఈ గ్రీవెన్స్‌ను జిల్లాలోని ఆయా వర్గాల ప్రజలు వచ్చి తమ సమస్యలను అర్జీల ద్వారా సమర్పించి పరిష్కరించుకోవాలని డి.డి తెలిపారు. ఈ అవకాశాన్ని ఎస్సీ,ఎస్టీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

# భక్తుల కొంగు బంగారం చౌడేశ్వరి దేవి!

**- నాటి అమరావతి నేటి అమడగూరు - ఆలయ ధర్మకర్త మార్పుతో మరింత అభివృద్ధి - దినదిన అభివృద్ధి చెందుతున్న చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయం**

**అమడగూరు, మేజర్ న్యూస్ :** క్రీస్తు పూర్వం 850 సంవత్సరాల క్రితం నేటి అమడుగూరుని అమరావతి పట్టణముగా పిలిచేవారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన వడియ రాజులు అనేవారు వక్కల వ్యాపారం నిమిత్తం ఈ ప్రాంతానికి వలస వచ్చారు. అమరావతి పట్టణ సమీపంలో అమడగూరమ్మ గుడి దగ్గర గుడిసెలు వేసుకొని నివాసం ఉండేవారు.వీరికి చిన్న పాప (చౌడమ్మ) ఉండేది.చౌడమ్మను గుడి వద్ద వదిలిపెట్టి పెద్దలువ్యాపార నిమిత్తం బయట వెళ్లేవారు.ఒకనాడు ప్రతిరోజు మాదిరి మొక్కల వ్యాపారం వెళ్లిపోవాలని వెళ్ళిపోయారు. ఆరోజు సాయంత్రం వ్యాపారం ముగించుకొని ఇంటికి వస్తే చౌడమ్మ కనిపించలేదు. చుట్టుపక్కల వెతికిన కనిపించకపోవడంతో చౌడమ్మా అని కోతలు వేయడంతో ఉప్పు పొదల నుండి ఇక్కడే ఉన్నానని పలికేదని కథనం వుంది.చివరికి నేను ఇక్కడే వున్నానని మాటలు వినిపించేవి.అమడగూరమ్మ నన్ను తనలోనికి ఆవహించుకోందని నేను ఇక్కడే వుంటానని చెప్పినట్లు కథనం. నాకు ఇక్కడే ఆలయం కట్టించాలని చెప్పినట్లు పూర్వికులు కథనం.దాంతో చౌడమ్మ తల్లిదండ్రులు,అన్నగార్లకు ఏమి చేయాలో దిక్కుతోచక చౌడమ్మ అన్నలు ఇద్దరూ పెద్దకర్రన్న, చిన్నకర్రన్న లు చెల్లెలకు కాపలాగా ఉత్తరం వైపు ఒకరు దక్షిణం వైపు ఒకరు ఉండిపోయినట్లు కథనాలు తెలుపుతున్నాయి.దీంతో చౌడమ్మ కోరికతో ప్రతి సంవత్సరం అమరావతి పట్టణానికి వచ్చి పూజలు చేసుకొని పోవడంతో భక్తులు కోరిన కోర్కెలు తీర్చడంతో ప్రత్యేక విశిష్టతను చాటుకున్నాయి.అలాగే మరో కథనం కూడా వున్నట్లు చరిత్ర చెబుతోంది.పూర్వం ఈ అమరావతి పట్టణాన్ని శ్రీరంగ రాజు అనే రాజు పాలించేవాడని ఆయన కాలంలో రాజ్యం ఎంతో సంతోషంగా సుభిక్షంగా వుండేవారని కథనం.అయితే శ్రీరంగరాజుకు సంతానం లేకపోవడంతో ఆ రాజు మానిసక ఒత్తిడితో బాధపడేవారని దాంతో ఆయన సంతానం కోసం నోములు,దానాలు,ధర్మాలు,యాగాలు,యజ్ఞములు ఎన్ని చేసిన ఆయన కు సంతానం కలగలేదని పూర్వికులు కథనాలు చెబుతున్నారు.ఒకనాడు రాజుకి చౌడమ్మ కళలోకి కనిపించి ఈ అమరావతి పట్టణానికి రెండు



వైపులా రెండు చెరువులు తవ్వించి చౌడేశ్వరీ దేవి అమ్మవారు పేరిట ఆలయం నిర్మిస్తే సంతానం కలుగుతుందని చెప్పిందంట.దాంతో రాజు వెంటనే అమరావతి పట్టణానికి రెండు వైపులా ఒకవైపు పెద్ద చెరువు మరోవైపు దేవరగుడి చెరువు తవ్వించి అమ్మవారి పేరిట ఆలయం నిర్మించాడు.అమరావతి పట్టణంలో నిర్మించిన ఆలయంలో మూలవిరాట్ ను అమడగూరమ్మ గా కొలుస్తుండేవారు.నేడు ఈ అమడగూరమ్మనే చౌడేశ్వరీ దేవిగా భక్తులు కొంగు బంగారంగా కొలుస్తూ విరజల్లుతోంది.తర్వాత రాజుకి సంతానం కలిగి రాజ్యం ఎంతో సుఖ సంతోషలతో సుభిక్షంగా సాగించేవారు.కాల క్రమేనా అమరావతి పట్టణాన్ని అమడగూరు గా రూపాంతరం చెందింది.

### ఉగాది పండుగను పురస్కరించుకొని ఉత్సవాలు ప్రారంభం

ఆనాటి నుండి ప్రతి సంవత్సరం ఉగాది పండుగను పురస్కారించుకొని చైత్ర మాసంలో అర్చకులు,గ్రామ పెద్దలు ఉత్సవాలను నిర్వహిండం పరిపాటిగా మారింది.ఉగాది పండుగ నుండి పౌర్ణమి వరకు 16 గ్రామాలలో ఒక్కొక్క రోజు ఒక్కొక్క గ్రామంలో అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా గావించడం జరుగుతుంది.తిరిగి పౌర్ణమి రోజు ఆలయానికి చేరుకొని కుంభకూడు కార్యక్రమం నిర్వహిస్తారు.ఆ కుంభకూడు రోజున జంతు బలిధానం చేసి కుంభకూడు పై చల్లుతారు.ఆ కుంభకూడును ప్రజలు తీసుకెళ్లి పంట పొలాలు,ఇండ్ల పైన వేయడం ద్వారా సుఖ సంతోషాలతో వుంటారని భక్తుల నమ్మకం.కుంభకూడు కార్యక్రమం నుండి అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభ మవుతాయి.తర్వాత రోజు ఉయ్యాల సేవ కార్యక్రమాన్ని శీతిరెడ్డిపల్లి గ్రామస్తులు నిర్వహిస్తారు.సూర్య ప్రభ కార్యక్రమాన్ని చీకిరేవులపల్లి, రెడ్డివారిపల్లి,నల్లగుట్లపల్లి గ్రామస్తులు ఉభయ దారులుగా వ్యవహరిస్తారు.చంద్ర ప్రభ ఉత్సవాన్ని అమడగూరు బలిజ సంఘం,శెట్టిబలిజ సంఘం వారు చేస్తారు.శ్రీ జ్యోతి ఉత్సవాన్ని ఎ.కొత్తపల్లికి చెందిన మాజీ జడ్పీటీసీ పొట్ట పురుషోత్తం రెడ్డి కుటుంబ సభ్యులు అత్యంత వైభవంగా జరిపిస్తారు. అశ్వ వాహన కార్యక్రమాన్ని రెడ్డివారిపల్లికి చెందిన ఎస్ఎల్ ఎన్ రెడ్డి కుటుంబ సభ్యులు,సింహవాహనాన్ని కొలిమిరాళ్లపల్లికి చెందిన కడగుట్ట శివశంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు, హంసవాహనం ఉత్సవాన్ని గాజులపల్లి ముదుగుబ్బ సుబ్బరాయప్ప కుటుంబ సభ్యులు జరిపించడం ఆనవాయితీగా వస్తోంది.

### దినదిన అభివృద్ధి చెందుతున్న ఆలయం

చౌడేశ్వరీ దేవి ఆలయం దినదిన అభివృద్ధి చెందుతూ భక్తులకు కొంగు బంగారంగా విరజిల్లుతోంది.కర్ణాటక రాష్ట్రం ఉత్తరహల్లి బిజెపి ఎమ్మెల్యే క్రిష్ణప్ప,తన సోదరుడు శ్రీనివాసులు,మరికొందరు భక్తులు సహాయ సహకారాలతో ఆలయ అభివృద్ధి చెందుతోంది.ఆలయాన్ని గర్బగుడి,గోపురాలు,కళ్యాణ మండపం విశ్రాంతి గదులు నూతనంగా నిర్మించి ఎంతో అభివృద్ధి చేశారు.అంతేకాక ఎమ్మెల్యే క్రిష్ణప్ప ఆలయ సమీపంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని గత నాలుగు సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారు.



**నేటి నుంచి అమ్మవారి బ్రహ్మోత్సవాలు**

**12-4-2025 కుంభకూడు**

**13-4-2025 ఉయ్యాల సేవ**

**14-4-2025 సూర్య ప్రభ**

**15-4-2025 చంద్ర ప్రభ**

**16-4-2025 శ్రీ జ్యోతి**

**17-4-2025 అశ్వాహనము**

**18-4-2025 సింహవాహనము**

**19-4-2025 హంసవాహనము. ఉత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.**

### ఆలయ ధర్మకర్త మార్పుతో మరింత అభివృద్ధి చెందిన ఆలయం

ఆలయ ధర్మకర్తగా భాధ్యతలు చేపట్టిన మాజీ జడ్పీటీసీ పొట్ట పురుషోత్తం రెడ్డి అనాతి కాలంలోనే ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.కురిసిన బారి వర్షాలకు ఆలయ గర్భగుడి తో సహా ఆలయం మొత్తం నీళ్లు నిల్వ వుండి పోవడంతో భక్తులు కుర్చోవడానికి కూడా లేక తీవ్ర ఇబ్బందులు పడేవారు.భక్తుల ఇబ్బందులను గుర్తించిన ఆలయ ధర్మకర్త గుడి చుట్టూ దాదాపు పది అడుగుల లోతు కాంక్రీటు వేసి నీళ్లు నిల్వ లేకుండా చేసి ఆలయం చుట్టూ సిమెంట్ తో కాంక్రీటు వేసి భక్తులు సేదతీర్చుకోవడానికి బల్లలు వేయించారు.అంతేకాక ఆలయం వద్ద ప్రజల కోసం శుద్ధజాల తాగునిటీ ప్లాంట్,సప్లయర్ వస్తువులు ఏర్పాటు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేశారు.ఎన్నడూ లేని విధంగా లక్షలు రూపాయలు ఆదాయం తీసుకోచ్చారు.దీంతో ఆలయ అభివృద్ధి రోజు రోజుకి అభివృద్ధి చెందుతూ భక్తుల పాలిట అమ్మవారు కొంగు బంగారంగా విరజల్లుతోంది. ఉత్సవాలు సందర్భంగా విద్యుత్ లైట్లు,పూస పనులు,ఆర్కెస్ట్రా ,హరికథలు,డ్యాన్స్ లు వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.అమ్మవారు బ్రహ్మోత్సవాలను తిలకించడానికి భక్తులు కర్ణాటక ,తమిళనాడు,రాష్ట్రాలు నుండి కూడా వేల సంఖ్యలో తరలివస్తారు.

## ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీలో అత్యధిక మార్కులు సాధించిన రాప్తాడు విద్యార్థులు

రాప్తాడు మేజర్ న్యూస్ :మండల కేంద్రానికి చెందిన బుడగల శ్రీనివాసులు కుమార్తె నిత్యశ్రీ మొదటి సంవత్సర బైపీసీలో 440 మార్కులకు 428 మార్కులు సాధించింది. పామెర్ల పంపు ఇంద్ర శేఖర్ కుమారుడు పామెల్ల మనో కృష్ణ ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీలో 440 మార్కులకు 417 మార్కులు సాధించాడు .ఈ సందర్భంగా విద్యార్థులను తల్లిదండ్రులు అభినందించారు .





## బ్లేడుతో గొంతు కోసుకొని యువకుడు ఆత్మహత్యాయత్నం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డులో ఉన్న ఎన్ఆర్ కాలనీ కి చెందిన పవన్ కుమార్ అనే యువకుడు శనివారం ఉదయం బ్లేడుతో గొంతు కోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. అతని తండ్రి తెలిపిన మేరకు మతిస్థిమితం సరిగా లేని సమయం లో ఇలాంటి పనులు చేస్తుంటాడని తెలిపారు. రక్తపు మడుగులో ఉన్న అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## టి. రామన్న కంటి దానం అందరికీ ప్రేరణ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కుల్లయప్ప కంటి సేకరణ కేంద్రం లో ఒక హృద్యమైన సంఘటన జరిగింది. చంద్రబాబు నగర్ నివాసి, 80 ఏళ్ల టి. రామన్న ఉదయం 8:05 గంటలకు సహజ మరణం అనంతరం తన కళ్ల పొరలను దానం చేశారు. ఇది ఆయన చేసిన గొప్ప సేవగా నిలిచిపోతుంది. ఈ మహత్తరమైన నిర్ణయాన్ని ఆయన కుటుంబ సభ్యులు కుమారులు శ్రీనివాసులు, గోవిందు, మనుమడు బి.ఆర్. హరిప్రసాద్, మనుమరాలు లత గౌరవించారు. శ్రీరస్తు క్యాటరర్ రామకృష్ణ, ఆలంబన జనార్దన్ ప్రోత్సాహం, విజయ భాస్కర్ రెడ్డి సహకారంతో ఈ కార్నియా దానం విజయవంతమైంది.

# చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోనే నేషనల్ పార్క్ వద్ద శుక్రవారం సాయంత్రం వృద్ధ దంపతు లు పురుగుల మందు తాగి ఆత్మహత్యానికి పాల్పడిన సంఘటనలో వృద్ధుడు నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందాడు. శుక్రవారం సాయంత్రం నేషనల్ పార్క్ వద్ద ఇద్దరు వృద్ధ దంపతులు అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు 108 కు సమాచారం అందించి వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అయితే వారి వివరాలు ఆనవాళ్లు ఏమి లభించలేదని వారు తెలిపారు. వృద్ధ దంపతులలో ఒకరైన వృద్ధురాలు తన పేరు శాంతమ్మ అని, తన భర్త పేరు శివానందప్ప అని ఆమె తెలిపారు. వారిది ఏ ఊరు ఏ ప్రదేశం అనే విషయాలను ఎందుకు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు అనే విషయాలను వెల్లడించలేదు. దీంతో వారిని అత్యవసర వైద్య విభాగంలో చేర్చి వైద్య సేవలు అందిస్తున్నారు. వారిలో వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు నిర్ధారించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన మంగళకర విద్యార్థులు



పుట్టపర్తి. మేజర్ న్యూస్ పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి మంగళకర విద్యార్థులు ఇంటర్ మొదటి,ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు.మొదటి సంవత్సర ఫలితాల్లో 324 మంది విద్యార్థులకు గాను 221 మంది విద్యార్థులు ఉత్తీర్ణతతో 68% శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 365 విద్యతులకు 302 మంది ఉత్తీర్ణత సాధించారు.మొదటి ఎంపీసీ హచ్ నాగలక్ష్మి 470 గాను 463 మార్కులు సాధించగా, ఎన్.గీతిక 461,ఎం.సుమిత్ర 459, సి.సుస్మిత 458, సి.సౌమ్య 457,తేజస్విని 454 సాధించారు. మొదటి సంవత్సరం బైపిసి గ్రూపు నందు 440 మార్కులు గాను పి. సోఫియా 420,నవ్యశ్రీ 419, కావ్యశ్రీ 418 మార్కులు సాధించారు. మొదటి ఎంఈసి కె.చంద్రకళ 500 గాను 408,మొదటి సీఈసీ ధ్యాన చందర్ 500 గాను 431 కే.హరిప్రసాద్ 430 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరము ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ డీ.తౌఫిక్ 1000 మార్కులకు 978, డీ.ధనుష్ 975,ఎన్. కార్తీక్ రెడ్డి 962,సెకండ్ బైపిసి బి.రక్షిత 956, బి. శశికళ 939,సెకండ్ సీఈసీ సాయి దీపిక 941 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మంగళకర విద్యాసంస్థల చైర్మన్లు సురేష్ కుమార్, అర్యా ప్రకాశ్, ఏ ఓ జయచంద్రారెడ్డి,సిబ్బంది విద్యార్తులను అభినందించారు.ఈ సందర్భంగా కళాశాల ముందు విద్యార్థులచే కేకు కోసి పంచిపెట్టారు

# డిప్యూటీ సీఎం తనయుడు కోలుకోవాలని ప్రత్యేక పూజలు చేసిన జనసేన నాయకులు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు అయిన మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని శుక్రవారం హనుమాన్ దేవస్థానంలో జనసేన పార్టీ నాయకులు పుట్టపర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయన మాట్లాడుతూ మార్కు శంకర్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాసులు జనసేన నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు



# ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మే 15 నుండి18 వరకు తిరుపతిలో జరిగే ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం విలేకరుల సమావేశంలో జాతీయ మహాసభల వాల్ పోస్టర్లను సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మొహమ్మద్ ,మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్, మాజీ విద్యార్థి నాయకుడు రిటైర్డ్ మాస్టర్ జెక్రియ పలువురు అనంత ప్రముఖులచే విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొత్రేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సంతోష్ కుమార్ , సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం తమ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి 11 సంవత్సరాలు కావిస్తున్న ఉద్యోగాలు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఉద్యోగాల పీకేస్తూ దేశానికి తలమానుకులైన త్రివిధ దళాలు కూడా ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పే ప్రయత్నం చేశారన్నారు. యువతను మతం పేరుతో రెచ్చగొడుతూ మనుషుల మధ్య తారతమ్యాలను ఆపాదిస్తూ వారిని కులం పేరుతోనూ మతం పేరుతో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల కల్పన చేయకపోగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వే, బ్యాంకింగ్, ఎయిర్ పోర్ట్, పోర్టులు ప్రవేట్ కంపెనీలకు అప్పనంగా అప్పజెప్తో ఉన్న ఉద్యోగాలు కూడ ఊడ కొడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. డబల్ ఇంజన్ సర్కార్ అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఉద్యోగాలు కల్పనలో వైఫల్యం చెందిందన్నారు. 2024 ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మెగా డిఎస్సీ పైన మొదటి సంతకం చేస్తానని హామీ ఇచ్చి సంతకం చేసి నోటిఫికేషన్



మరచిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో యువతల ఉద్యమ స్ఫూర్తి నెలకొల్పడానికి తిరుపతిలో మే 15 నుండి 18 వరకు జరిగే అఖిల భారత యువజన సమాఖ్య 17వ జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయ మహాసభల్లో మొదటి రోజు మే10 వేలాది మందితో ర్యాలీ బహిరంగ సభ నిర్వహించి అనంతరం మూడు రోజులు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి 1000 మంది ప్రతినిధులతో మహాసభలో దేశవ్యాప్తంగా నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందించడానికి మహా సభలు వేదిక కానున్నాయన్నారు. ఈ మహాసభ కి అధిక సంఖ్యలో యువతీ యువకులు నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మొహమ్మద్, హ్యూమన్ రైట్స్ స్టేట్ జకిర్ హుస్సేన్, రిటైర్డ్ హెచ్ఎం జాకీర్, బంగారు భాష, ఖాజా, ఏఐవైఎఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివాస్ , నాయకులు కుమార్, రాంబాబు, అశోక్ సురేంద్ర నాగయ్య తదితరుల పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలేకు భారతరత్న ఇవ్వాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆధునిక భారతదేశపు మొదటి సామాజిక విప్లవకారులు మహాత్మ జ్యోతిబాపూలే కు భారతరత్న అవార్డు ఇవ్వాలని ఆల్ ఇండియా ఎస్సీ ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వి ఎమ్ రవి శంకర్ డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని ఎన్జీవో హెూం లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే భారతదేశానికి స్వాతంత్రం రావడానికి వంద సంవత్సరాల క్రితమే మనిషిని మహెూన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే మాత్రమేనని చాటి చెప్పారన్నారు.అక్షరం కొందరిది కాదు, అక్షర జ్ఞానం అందరిది కావాలని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. విద్య విశ్వీకరణను సమర్థించిన మొదటి సంఘ సంస్కర్త కూడా జ్యోతిరావు పూలే... ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇచ్చి సముచిత గౌరవాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారులు బి ఎన్ సుబ్బన్న పాల్గొన్నారు.

# నీలకంఠాపురం ఉన్నత పాఠశాలలో ఇస్రో టూర్‌కు ఎంపికైన ఇద్దరు విద్యార్థులు..





మడకశిర మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కావ్య,చరణ్, అను విద్యార్థులు 2023-24 సంవత్సరానికి సంబంధించి ఇన్స్పైర్ మనాక్, లో భాగంగా ఇస్రో టూర్ కు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రంగస్వామి తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు గ్రామస్తులు ఎంపికైన విద్యార్థులను ఇరువురిని అభినందించారు ఈ సందర్భంగా..సిడబ్ల్యుసి నెంబర్,మాజీ మంత్రి,ఎన్, రఘువీరారెడ్డి,శుభాకాంక్షలు, తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. తాను చదివిన పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ఇంటికి రావడం చాలా హర్షనీయమని ఆయన కొనియాడారు విద్యార్థులను తీర్చిదిద్దిన పాఠశాల ఉపాధ్యాయులు మరుతి కుమార్ వెంకట ప్రసాద్ సూర్య ప్రకాష్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు

# మహిళా చట్టాలకు ఆద్యుడు డా. బి.ఆర్ అంబేద్కర్

## - 14న అంబేద్కర్ జయంతి రోజున ప్రతి విద్యార్థి నివాళులర్పించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని ఈనెల 14న ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జై భీమ్ సేన ర్యాలీ కరపత్రాలను శనివారం నగరంలోని గిల్డాఫ్ సర్వీస్ స్కూల్ వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ లో విద్యార్థినిలు, వార్డెన్ తో కలిసి జిల్లా ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు అడ్వకేట్ డా.చెన్నోళ్ల తిరుపాలు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం అనేక చట్టాలను రూపకల్పన చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 నుంచి 16 వరకు పురుషులతో పాటు మహిళలు కూడా విద్యా, ఉద్యోగ,రాజకీయ రంగాలలో సమాన అవకాశాలు పొందుతున్నారని,గతంలో మహిళలు చదువుకోకూడదు ఉద్యోగాలు చేయకూడదు అనేక నిబంధనలు పెట్టి వారి స్వేచ్ఛకు భంగం కలిగించే వాళ్ళని,ఈరోజు మహిళలు అన్ని రంగాలలో వారి పాత్ర ఉంది అంటే అంబేద్కర్ పోరాట ఫలితమే అన్నారు. వేతనాలలో లింగ వివక్షత లేకుండా పురుషులతో పాటు మహిళలకు కూడా సమాన పనికి సమాన వేతనం ఉండాలని చెప్పారన్నారు. మహిళలకు రక్షణ కోసం అనేక చట్టాలు కల్పించబడ్డాయంటే ఆయన కృషి ఫలితమే అన్నారు. ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం . అజయ్ బాబు, ట్రెజరర్ ఎం. ఓబులేషు, సహాయ కార్యదర్శి జోసెఫ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా నల్లమాడలో ఆర్‌సిపి నాయకుల నిరసన

నల్లమాడ, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతూ గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరల పై పెట్రోల్, డీజిల్ ఇతర నిత్యావసర వస్తువుల పై ధరలు పెంచడం తో ఏమీ కొనలేని, తిన లేని పరిస్థితి. సామాన్య ప్రజలకు దాపురించిందని అందుకు నిరసనగా శనివారం మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో ఆర్ సి పి నాయకులు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లెల గంగాధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నే ఆర్టీసీ మూడు రోజుల కూడలిలో ద్విచక్ర వాహన టైర్లను కాలుస్తూ నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కలలో పేద ప్రజలకు పన్నుల భారం వేయమని ప్రకటిస్తూనే సామాన్య ప్రజ లపై గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను పెంచుతూ నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. పెంచిన గ్యాస్ తక్షణ మే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు ప్రధాని నరేంద్ర మోడీ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యత వహిస్తూ పేద ప్రజల పైన వేసిన పన్నుల భారాన్ని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధిస్తున్న సుంకాల భారాన్ని అన్ని దేశాలు భరించాల్సిన పరిస్థితి నెలకొంటుందని అందులో భాగంగానే భారతదేశం కూడా పన్నుల భారాన్ని మోయాల్సిన దుస్థితి రాబోవు కాలంలో ధరలు చార్జీలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు నిత్యావసర వస్తువులు అధికంగా పెరిగే సూచనలు కనబడుతున్నాయి. ఇది ప్రజలు గుర్తించాలని అందుకు పోరాటానికి ప్రజలందరూ సమాయత్తం కావాలని నాయకులు పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో ఈ పెంచిన ధరలన్నిటికీ నిరసనగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు భవిష్యత్తులో నిర్వహిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మగ్గం చంద్ర, వెంకటయ్య, సుధాకర, ముత్యాలు రాజు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## చీపులేటిలో ఆంజనేయ స్వామికి జ్యోతులతో ప్రత్యేక పూజ..



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర నగర పంచాయతీ పరిధిలో గల చీపులేటి గ్రామం నందు ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం రోజున ఆలయ అర్చకులు స్వామివారికి పుష్పాలంకరణ చేసి ప్రత్యేక పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా చీపులేటి గ్రామంలోని గ్రామస్తులు కుల మతాలకు అతీతంగా కలసికట్టుగా అందరూ కలిసి భక్తి శ్రద్ధలతో నియమనిష్ఠలతో ఆంజనేయ స్వామికి జ్యోతిలను తయారు చేసి పలు రకాల పుష్పాలతో అలంకరించి గ్రామం నుండి ఆలయం వరకు మహిళలు జ్యోతులను తలపై మోసుకుని వెళ్లి ఆంజనేయ స్వామి గర్భగుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి అనంతరం స్వామివారికి సమర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో చీపులేటి గ్రామస్తులు పెద్దలు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా సోముల గురు ప్రసాద్

**– శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు దంకనాచారి.**





మడకశిర, మేజర్ న్యూస్: అనంతపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా శుక్రవారం సీనియర్ లాయర్ సోముల గురు ప్రసాద్ ను ఎన్నిక కావడం పట్ల జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు దంకనాచారి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనంతపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా 3వ సారి సోముల గురుప్రసాద్ సాయి గెలుపొందడం శుభ పరిణామం అని ఆయన తెలిపారు. విశ్వబ్రాహ్మణ జాతి అభివృద్ధికి అహర్నలు కృషి చేస్తున్న ఆయనకు జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు

లేపాక్షి, మేజర్ న్యూస్:లేపాక్షిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం లో 73 మంది విద్యార్థులకు గాను 21 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. రెండవ సంవత్సరం ఇంటర్ లో 30 మందికి 29 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ మహబూబ్ బాషా తెలిపారు. అలాగే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మొదటి ఇంటర్లో 37 మంది విద్యార్థినిలు 28 మంది ఉత్తీర్ణత సాధించారని స్పెషల్ ఆఫీసర్ నీలిమ తెలిపారు. రెండవ సంవత్సరంలో 24 మందికి 24 మంది ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరం ఇంటర్ లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు . అదేవిధంగా మహాత్మా జ్యోతిబా పూలే ఏపి గురుకుల పాఠశాలలో మొదటి ఇంటర్ పరీక్షల్లో 130 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 109 మంది విద్యార్థులు ఉత్తీర్ణత



సాధించగా, 21 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. మొదటి ఇంటర్లో 84 శాతం ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా రెండవ ఇంటర్లో 125 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఒక విద్యార్థి ఫెయిల్ అయి 38.2 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ సెకండియర్ లో ఎంపీసీ గ్రూప్ లో దివాకర్ 384, బైపీసీ గ్రూప్ లో జి.శ్రీశాంత్ 850, ఎంఈసీ గ్రూప్ లో హెచ్.ఆంజనేయులు 813, సీఈసీ గ్రూప్ లో ఎం. పవన్ కుమార్ 321 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపాల్ సుందరరాజు తెలిపారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన గుప్తా కళాశాల విద్యార్థులు



అగళి మేజర్ న్యూస్: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో కేజివి గుప్తా కళాశాల విద్యార్థులు మొదటి ఇంటర్లో 52 శాతం, సెకండ్ ఇంటర్లో 80 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ రఘురామ్ తెలిపారు. మొదటి సంవత్సరం ఇంటర్లో సి ఈ సి గ్రూపులో ప్రథమ స్థానాన్ని హెచ్. ఉష 427/500 మార్కులు, ద్వితీయ స్థానం హెచ్.సునీత 400/500 మార్కులు, తృతీయ స్థానం ఎం.బిందు శ్రీ 349/500 మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ రఘురామ్ తెలిపారు. రెండవ సంవత్సరం ఫలితాల్లో సిఇసి గ్రూపులో ప్రథమ స్థానం ఎన్. జగన్నాథ్ 827/1000 మార్కులు, ద్వితీయ స్థానం సి. శిరీష 811/1000 మార్కులు, తృతీయ స్థానం బి. నందిని 734/1000 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ రఘురామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అధ్యక్షులు డాక్టర్ బి. గోవిందప్ప,కార్యదర్శి బి.శ్రీనివాస్ మూర్తి, కరస్పాండెంట్ హనుమంతరాయప్ప, ఉపాధ్యక్షులు దేవరాజు, కృష్ణప్ప, కల్లప్ప, రవి కుమార్, వెంకటేష్ కుమార్, శివప్ప అందరూ విద్యార్థులను అభినందించారు

## ఇంటర్లో మెరిసిన కస్తూర్బా గాంధీ ఆణిముత్యాలు

రాప్తాడు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ పాఠశాల ఇంటర్లో మొదటి సంవత్సరం 87% ఉత్తీర్ణత సాధించారు . రెండవ సంవత్సరం 97% ఉత్తీర్ణత సాధించారని కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ ముత్యాలమ్మ శనివారం తెలిపారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరంలో 440 మార్కులకు 420 మార్కులు సాధించి ఎం వనజ ప్రథమ స్థానం సంపాదించింది . అదేవిధంగా 440 మార్కులకు 412 మార్కులు సాధించి బి కీర్తి రెండవ స్థానం సంపాదించింది . ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాలసిబ్బంది అభినందించి స్వీట్లు పంచారు .ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులు ప్రమీలారాణి 1000 మార్కులకు 941 మార్కు సాధించిప్రథమ స్థానంలో నిలిచింది . అదేవిధంగా భార్గవి 1000 మార్కులకు 928 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచింది .

## ఘనంగా హనుమాన్ విజయోత్సవ ర్యాలీ

తనకల్లు, మేజర్ న్యూస్ :మండలంలోని పలువురు యువకులతో పాటు రామ భక్తులు హనుమాన్ విజయోత్సవం సందర్భంగా తనకల్లు ఆంజనేయస్వామి దేవాలయం నుండి కొక్కంటి క్రాస్ పాపాగ్ని నది ఆంజనేయ స్వామి విగ్రహం వరకు జైశ్రీరామ్ జై ఆంజనేయ అంటూ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాముడికి అత్యంత నమ్మకమైన బంటుగా, తన విజయానికి సహకారం అందించినటువంటి హను మంతుడికి చైత్ర మాసంలో పౌర్ణమి రోజు సన్మానించి ఆలింగనము చేసుకొని విజయోత్సవం చేసుకోవడంతో ఆనాటి నుండి ఘనంగా ఈ వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ.. ఈ కార్యక్రమంలో యుగంధర్, ప్రసన్న, ఎంపీటీసీ అమర్ కార్తికేయ, చందు, సోము హర్ష శీనా వెంకటేష్, యువకులు పాల్గొన్నారు.



## జిల్లా టాపర్ పామిడి విద్యార్థిని



పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన పేద బైపీసీ విద్యార్థిని పీ సమర్నాజ్ సీనియర్ ఇంటర్ ఫలితాల్లో తన సత్తా చాటారు. సీనియర్ బైపీసీలో మొత్తం 1000 మార్కులకు తన అత్యుత్తమ ప్రతిభతో 980 మార్కులతో ఉత్తీర్ణత సాధించి జిల్లా టాపర్గా నిలిచింది. ఈ కళాశాలకు సంబంధించి జూనియర్ ఇంటర్లో 35శాతం, సీనియర్ ఇంటర్ 67 శాతం ఫలితాలు సాధిం చారు. అలాగే ఏపీ మోడల్ స్కూల్లో మొదటి సంవత్సరంలో 62శాతం, రెండవ సంవత్సరంలో 73శాతం ఉత్తీర్ణత పొందారు. ఆ కళాశాలకు సంబంధించి ఫస్ట్ ఎం పీసీలో అంజుమ్ 470కు 439 మార్కులు, బైపీసీలో కుమ్మర శ్రావణి 440 మార్కులకు గాను 418 మార్కులు, ఎంఈసీలో శ్రీలేఖ 398 మార్కులు సాధించారు. సెకెండ్ ఎంపీసీలో ఎస్ శిరీషా 1000 మార్కులకు 890 మార్కులు, బైపీసీలో గ్లోరి 869 మార్కులు, సీఈసీలో నవని 816 మార్కులు, ఎంఈసీలో 799 మార్కులతో తమ ప్రతిభను చాటారు. అదేవిధంగా కస్తూరిబా గాంధీ బాలికాలయంలో ప్రథమ సంవత్సరంలో ఇంటర్ లో 48 శాతం, ద్వితీయ సంవత్సరం ఇంటర్లో 85 శాతం చొప్పున ఉత్తీర్ణత లభించింది. అందులో కేవలం ఎంఈసీ గ్రూపు గల ఈ కళాశా లకు సంబంధించి ఫస్ట్ ఎంఈసీలో బీ నందిని 408 మార్కులు, పీ రుచిత 397 మార్కులు పొందారు. సెకెండ్ ఇయర్లో ఎంఈసీలో ఎం సౌమ్య 856 మార్కులు, ఆర్ శ్రావణి 842 మార్కులు సాధించారు. తమ అత్యుత్తమ ప్రతిభా పాటవాలతో కళాశాలలకే మంచిపేరు తెచ్చిన ప్రతిభావంత విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుభద్రమ్మ, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అరుణ, కేజీబీవీ ప్రిన్సిపల్ సౌభాగ్యలక్ష్మి ప్రశంసించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన... మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని ఒడిసి, గొల్లపల్లి, కొండకమర్ల, దబురువారిపల్లి, ఇనగలూరు, నాయనా కోట తండా గ్రామాల్లో శనివారం పలు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పరామర్శించారు. ఇనగలూరు లో మృతి చెందిన రహంతుల్లా కుటుంబాన్ని, కొండకమర్లలో మృతి చెందిన మాజీ డీలర్ సింగనమల బాబు కుటుంబాలతో పాటు మిగతా వారి కుటుంబాల సభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి అండగా ఉంటానని వారికి ధైర్యం చెప్పారు. ఆయన వెంట నూతన మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు, బోయపాటి జగన్నో హన్ చౌదరి, ఎద్దుల రామసుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, మాజీ డీలర్ ఎద్దుల రంగారెడ్డి, మహబూబ్ బాషా, భాస్కర్ రెడ్డి, నారాయణ మోహన్ నాయక్, నాయకులు ఉన్నారు.



## ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు

### - పాలపాటిదిన్నెలో ప్రత్యేక పూజలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటిదిన్నె శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయం నుంచి ఆలయ శుద్ధి, ప్రత్యేక అలంకరణ, ఆకు పూజలు, అర్చనలు అభిషేకాలు, ధూప దీప నైవేద్యం సమర్పణ లతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి మొక్కుబడులు తీర్చుకొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అన్నదానానికి. పలువురు విరాళం అందజేశారు. స్వామి వారి ఊరేగింపు. శ్రీ సీతారాముల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శ్రీరామ నామస్మరణతో మార్మోగాయి. ఆలయ ఈవో రవీంద్ర రాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఉపాధ్యక్షుడిగా పల్లపు గంగాధర్



నల్లచెరువు, మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన కమిటీ శ్రీ సత్య సాయి జిల్లా ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నుకున్నారని, ఉబిచెర్ల పంచాయతీ సచివాలయం కార్యదర్శి పల్లపు గంగాధర ను ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ఈ అవకాశం కల్పించిన శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కార్యదర్శుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. పల్లపు గంగాధర కు పలువురు అభినందనలు తెలియజేశారు.

## ప్రధానమంత్రి సూర్యోదయ స్కూలులో మొదటి ఇంటర్లో 11 శాతం, ఇంటర్ సెకండ్ లో 42 శాతం ఉత్తీర్ణత

అగళి మేజర్ న్యూస్: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రధానమంత్రి సూర్యోదయ స్కూల్ ( మోడల్ స్కూల్ ) లో మొదటి ఇంటర్లో 11.59 శాతం, సెకండ్ ఇంటర్లో 42.8 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ జాఫర్ తెలిపారు. మొదటి సంవత్సరం ఇంటర్లో బైపీసీ గ్రూపులో ప్రథమ స్థానం చందన 386/440 మార్కులు, సి ఈ సి గ్రూపులో ప్రథమ స్థానం ఎన్. అమృత 306/500 మార్కులు సాధించగా మొదటి సంవత్సరంలో 69 మంది విద్యార్థులకు గాను 8 మంది ఉత్తీర్ణులై 61 మంది ఫెయిల్ అయినట్లు తెలిపారు. రెండవ సంవత్సరంలో బైపిసి గ్రూపులో ప్రథమ స్థానం అనిత 804/1000 మార్కులు, సి ఈ సి గ్రూపులో ప్రథమ స్థానం హేమలత 848/1000 మార్కులు, ఎంపీసీ గ్రూపులో ప్రథమ స్థానం నాగచంద్ 520/1000 మార్కులు సాధించగా మొత్తం సెకండియర్ లో 70 మందికి గాను 30 మంది ఉత్తీర్ణులై 42.8 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ జాఫర్ తెలిపారు.

## మహనీయుల బాటలో నడుద్దాం



తనకల్లు, మేజర్ న్యూస్ : మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చెరుకూరి గంగులయ్య జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ చరిత్రలో మహనీయులు గా నిలిచిన జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి సంఘ సంస్కర్తలు అడుగుజాడలలో నడవాలని యువతకు పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కృషి చేయడం తో పాటు బాల్య వివాహాలు అరికట్టడం సతి సహగమనం స్త్రీల విద్యా హక్కును సాధించడంలో ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి గంగయ్య, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా చైర్మన్. కోటకొండ కిష్టప్ప, జిల్లా సెక్రటరీ మధు, శ్రీనివాసులు, రవి, చలపతి, భాస్కర గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తనకల్లు జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

తనకల్లు, మేజర్ న్యూస్ :స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాలలో ద్వితీయ సంవత్సరం 91.5 శాతం, ప్రథమ సంవత్సరం 56.3 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.ద్వితీయ సంవత్సరం లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల లో ఉస్మాన్ ఘనీ, సి ఈ సి 940 సుబేర , బైపిసి 926 మహమ్మద్ జునైద్, ఎంపీసీ 887 ప్రథమ సంవత్సర విద్యార్థులలో ప్రత్యూష , బైపిసి, 424 చంద్ర శేఖర్, సెరికల్చర్ , 461, మాహీర్, ఎంపీసీ, 427 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ చెన్నకేశవ ప్రసాద్ తెలియజేశారు. కస్తూరిబా గాంధీ బాలికల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు 82 శాతం, ద్వితీయ సమాచారం 99 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ అమీదా భి తెలిపారు.

## గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన జిల్లా కమిటీ ఎన్నిక



పుట్టపర్తి క్రైమ్ / నల్లమాడ, మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా గ్రామ పంచాయతీ కార్యదర్శులు నూతన కమిటీని సత్య సాయి జిల్లా కేంద్రంలో శనివారం ఈ నూతన కమిటీ ని ఎంపిక చేసినట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యక్షుడు శంకర్, పబ్లిసిటీ సెక్రటరీ ఓం ప్రకాష్ , గోపాల్ రెడ్డి హాజరై నట్లు తెలిపారు. ఈ సమావేశం ముందు శ్రీ సత్యసాయి జిల్లా గ్రామ పంచాయతీ కార్యదర్శుల నూతన అధ్యక్షుడిగా దాది రెడ్డి విశ్వనాథ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా ఈశ్వర్, గౌరవాధ్యక్షులు జైపాల్ రెడ్డి , ట్రెజరర్ గా శ్రావన్,అడిషనల్ జనరల్ సెక్రటరీస్ గా శ్రీకాంతు ,జనార్ధన్ రెడ్డిని అసోసియేట్ ప్రెసిడెంట్ గా ధనలక్ష్మి ,దివాకర్, ఇల్లు రాము, కంచ రాయప్ప, ఉపాధ్యక్షులుగా అనిత, రాజశేఖర్, చంద్రకాంత్, గంగాధర్ ని , ఆర్గనైజింగ్ సెక్రటరీ లుగా విజయ నాయక్ , ధనుంజయ్, విశ్వనాథ్, చంద్ర మోహన్ ను డివిజన్ ఇంచార్జ్ సెక్రటరీలుగా మహమ్మద్ అలీ, చక్రవర్తి, సుధాకర్ రెడ్డి, వరదరాజులు, మహిళా వింగ్ సెక్రట రీలుగా త్రివేణి ,రి జ్వాన, మమతా ని పబ్లిసిటీ సెక్రటరీగా సత్య, యోగేశ్వర్, ఈజీ రమణప్ప , సురేష్ ని ,ఈసీ మెంబర్లు గా నరసయ్య గౌడ్, ఏ ప్రసాద్, భాష, సాయి జయ శంకర్ , నాయక్ ,ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది తెలిపారు. నూతన కమిటీ ఎంపిక పట్ల సత్యసాయి జిల్లా లోని పంచాయతీ కార్యదర్శులు పలువురు శ్రేయోభిలాషులకు, మిత్రులు అభినందనలు తెలియజేశారు.

## ఇంటర్ ఫలితాలలో అమడగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మొదటి స్థానం

### - ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన గ్రామీణ విద్యార్థులు







అమడగూరు, మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్ ఫలితాల్లో గ్రామీణ విద్యా ర్థులు ప్రభంజనం సృష్టించారు. 2024-25 విద్యా సంవత్సరం ఇంటర్ ఫలితాలలో అమడగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటి అమడగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిపారు. శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో ద్వితీయ సంవత్సరం ఫలితాలలో విద్యా ర్థులు 96% ఉత్తీర్ణత సాధించారు. 49 మంది విద్యార్థులకు 47 మంది ఉత్తీర్ణత అయ్యారు. అలాగే మొదటి సంవత్సరం ఫలితాలలో 75% ఉత్తీర్ణత సాధించారు. 85 మంది విద్యార్థులకు గాను 64 మంది ఉత్తీర్ణత అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ తెలిపారు. మండలంలోని తుమ్మ ల గ్రామానికి చెందిన నూర్ మహమ్మద్ యం.పి.సి. గ్రూప్ లో 940/1000 మార్కులు సాధించి కళాశాల ప్రథమ స్థానం సాధించాడు. అదే గ్రామానికి చెందిన సమీర్ బై.పి.సి. గ్రూప్ నందు 937/1000 , ద్వితీయ స్థానం,టి. కుంట్ల పల్లి కి చెందిన సబిహా బై.పి.సి గ్రూప్ నందు 906/1000. మార్కులు సాధించి తృతీయ స్థానం సాదించింది. ఇంటర్ ఫలితాల్లో సత్యసాయి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఆమడగూరు అగ్రగామిగా నిలిచింది. ఈ ఫలితాలు సాధనలో అధ్యాపకులు విద్యార్థులపై చూపిన చొరవ, సమిష్టి సహకారం తో ఉత్తమ ఫలితాలు సాధించారని పలువురు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ ను , అధ్యాపక సిబ్బందిని అభినందించారు. అలాగే మండలంలోని ఆదర్శ పాఠశాల, కస్తూర్బా పాఠశాల లో ఇంటర్ విద్యార్థులు 90 శాతం ఉత్తర సాధించడంతో అయా పాఠశాలల ఉపాధ్యాయులను మండల ప్రజలు , విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## పూర్వ విద్యార్థుల కలయిక



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన పూర్వ విద్యార్థుల కలయిక 1978 నుంచి 1981 సంవత్సరం కు చెందిన పూర్వ విద్యార్థులు శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక ఆర్ జె హెచ్ ఫంక్షన్ హాల్ లో లేపాక్షిలోని నీలం సంజీవరెడ్డి ఓరియంట్ పాఠశాలలో చదివిన అనంతరం చింతలపాటి బాపిరాజు ప్రాచ్య కళాశాలలో కూడా చదివిన విద్యార్థులు సుమారు 40 మంది కలిసి అలనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకొని, ఉన్నత స్థాయిలో వివిధ ఉద్యోగాలు పొంది పదవీ విరమణ పొంది, వివిధ ప్రాంతాల్లో నుండి రావడం విశేషం. పూర్వపు విద్యార్థులు దుర్గాదేవి, దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## బాధిత బాలికను పరామర్శించిన ఎమ్మెల్యే



నార్పల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గంలోని నార్పల మండల కేంద్రంలో అత్యాచారానికి గురైన బాలికను అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రిలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వెళ్లి పరామర్శించారు. బాలిక ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి, వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అత్యాచారం చేసిన నిందితుడిని అరెస్టు చేసి ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారని తెలిపారు. మహిళలు, బాలికల రక్షణ విషయంలో రాజీ లేకుండా వ్యవహరించాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అధికారులను ఆదేశించారు. శివారు ప్రాంతాల్లో , ముఖ్యంగా బాలికల స్కూల్స్ వద్ద పోలీసుల గస్తీ ఎక్కువగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే ప్రజలు కూడా బాధ్యతగా పోలీసులకు విషయం చేర వేయాలని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని తెలియజేశారు.

## వైఎస్ఆర్ సిపికి అరవింద్ రమేష్ రాజీనామా

### బి పార్టీలో కష్టపడి పని చేసే నాయకులకు గుర్తింపు లేదని ఆవేదన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వైఎస్ఆర్సిపి పార్టీ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు 14 సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న.... అయినప్పటికీ పార్టీలో సరైన గుర్తింపు.. పదవి లేదని... ఆవేదనతో పార్టీకి రాజీనామా చేస్తున్నానని నగరంలోని ఆరవ డివిజన్ చెందిన అరవింద్ రమేష్ శనివారం తెలియజేశారు. ఆయన మాట్లాడుతూగతంలో కాంగ్రెస్ పార్టీలోనూ, తరువాత వైఎస్సార్సీపీ పార్టీ స్థాపించిన రోజు నుంచి 14 సంవత్సరాలు పార్టీ కోసం పనిచేస్తున్నానని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా అనంత వెంకట్రాంరెడ్డి గెలిచిన తర్వాత అయినా నాకు గుర్తింపు, పదవి లభిస్తుందని ఎంతో ఎదురుచూశానన్నారు. కానీ, ఒక్క పదవి లేదని, ఒక గుర్తింపు లేదని, డబ్బున్న వారికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని,నా ఆర్థిక పరిస్థితి కూడా ఎవ్వరికీ చెప్పుకోలేనంతగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీనే నమ్ముకుని కష్టపడిన వారికి అన్యాయం జరిగిందన్నారు. అందుకే నేను ఆవేదనతో,అవమానంతో, ఆర్థిక ఇబ్బందులతో, పార్టీకు రాజీనామా చేసినట్లు తెలిపారు.

## వాల్మీకి ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా వాల్మీకి, బోయ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఒక సదావకాశం. ప్రతీ ఏడాది లాగానే ఈ ఏడాది (2024-25) నందు ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన వారికి వాల్మీకి ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు ఆర్.సి.అక్కులప్ప, ప్రధాన కార్యదర్శి ఏ. చైతన్యకుమార్, కోశాధికారి జి.పవన్ కుమార్ లు సంయుక్తంగా శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. అర్హత, ఆసక్తి కలిగిన వారు పరీక్ష ఫలితాల విడుదల తర్వాత ఈనెల 24వ తేదీ లోపు దరఖాస్తులను ఆర్.సి. అక్కులప్ప (అధ్యక్షులు), వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం, డి.నం.28-787, సంఘమేష్ నగర్, అనంతపురం చిరునామాకు పంపించాలన్నారు.

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు 400 ఆపైన మార్కులు, ప్రైవేట్ కళాశాల విద్యార్థులు 420 ఆ పైన మార్కులు, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ప్రభుత్వ కళాశాల విద్యార్థులు 850 ఆపైన మార్కులు, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు 900 ఆపైన మార్కులు సాధించి ఉండాలన్నారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల విడుదల తర్వాత అందులోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరచిన వారి నుండి దరఖాస్తులను స్వీకరించిన తర్వాత వాల్మీకి ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. దరఖాస్తులో ఆన్లైన్ మార్కుల జాబితా, స్టడీ సర్టిఫికెట్, కుల, నివాస ధృవీకరణ పత్రాల జిరాక్స్ కాపీలను మీ ఫోన్ నంబరుతో సహా తప్పక జతపరచాలి. దరఖాస్తులను గూగుల్ ఫామ్ ద్వారా కూడా పంపవచ్చు. మరిన్ని వివరాలకు 9440774519, 8309090406 సంప్రదించాలని సూచించారు.

## నాదికూడా ప్రాణమే కదా సార్..!!

### - ఆత్మహత్యకు గురైన చిన్న గౌసుల్లా వీడియో వైరల్



తాడిపత్రి మేజర్ న్యూస్:నాదికూడా ప్రాణమే కదా సార్.... అంటూ శుక్రవారం స్టేషన్ ముందు ఆత్మహత్యకు గురైన బంగారు వ్యాపారి చిన్న గౌసుల్లా వీడియో శనివారం వైరల్ అయింది. స్టేషన్ కు పిలిపించి విచారించకుండా భయభ్రాంతులకు గురిచేసి ఒరేయ్ అంటూ విలువ లేకుండా మాట్లాడడం చాలా బాధాకరం అని భావోద్వేగం చెందాడు. లోకంలో ప్రతి ఒక్కరూ అన్యాయంగా ఉండరని కొద్దోగొపో న్యాయంగా బ్రతికి తినేవారు ఉంటారని వాపోయారు. సమస్యను విచారించకుండా అవమానపరుస్తూ మాట్లాడడం ఎంత మటుకు న్యాయం సార్ అని విచార హృదయంతో రోధించారు. వయసు 9 సంవత్సరాల నుండి గత 45 ఏళ్లుగా మార్కెట్లో పని చేస్తున్నానని తనకు ఇంతవరకు ఎలాంటి మచ్చ లేదని ,ఈరోజు నాపై లేని మచ్చ పెట్టారని ఏకరువు పెట్టారు. కుటుంబ మనుగడ కోసం కోసం డిస్కో పూసలు తయారుచేసి జీవితం సాగిస్తున్నానని కన్నీరు మున్నీరయ్యారు. నా చెయ్యి కాలు సరిగా లేకున్నా కష్టపడుతున్నానని అన్నారు . ఫైనాన్స్ పని చేస్తున్న వ్యక్తి చెప్పడం వల్లే నేను వస్తువును డబ్బులు చెల్లించి తీసుకురావడం జరిగిందన్నారు. ఆ రోజు రేటు ప్రకారం వారికి ఇవ్వవలసిన డబ్బులు ఇచ్చానన్నారు. వారి మాటలు విని విచారణ లేకుండా మాట్లాడడం చాలా బాధాకరం సార్ అంటూ బాధించాడు. వీడియో ఆధారంగా చిన్న గౌసుల్లా రోదనను బట్టి పోలీసులే అసలైన కారకులుగా అన్నట్లు కనపడుతోంది.ఏదేమైనా పోలీసుల నిర్లక్ష్యం తో ఓ నిండు ప్రాణం బలి అయిందనేదికాదనలేని వాస్తవం.అంతే కాకుండా మీరు మీరే తేల్చుకు రావాలని పోలీసులు చెప్పడం మరింత విడ్డూరంగా ఉంది.



A.Kousalya_956 | Amish Sathya Sarma_970 | G. Sathish Raghavan_913 | K.Dhanalakshmi_ 945 | K.Silpa_953 | P.Giridhar Naidu_947 | P.Nagamallika__ 931 | V. Ranjith Naik_910 | Y. Ganesh Kumar_953

## విజ్ఞాన్ విద్యార్థుల విజయ ప్రభంజనం...



B.Yogeswara_422 | Bhuvan Preeth_442 | D.Sruthi__ 448 | K.Vishnu Kumar_456 | Kashyap Karthik_455 | P.Spandana _405 | Ram Charan Naik_408 | Y.Susmitha _441

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : గత 18 సంవత్సరాలుగా అనంతపురం నగరంలో అగ్రగామిగా వెలుగొందుతున్న ఏకైక విద్యాసంస్థ విజ్ఞాన్ గ్రామీణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తోంది. ఈ ఏడాది కూడా తన విజయ ప్రభంజనం కొనసాగించింది. తాజాగా విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ ఫలితాల్లో 470 మార్కులకు గాను కె విష్ణుకుమార్ 456, వై.కసప్య కార్తీక్ 455, శృతి 448, ఎం భువన్ ప్రీత్ 442, సుస్మిత 441, యోగేశ్వర్ 422, స్పందన 405 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో రాంచరణ్ నాయక్ 500 మార్కులకు గాను 408, సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులు గాను అమిష్ సత్య శర్మ 970, కౌసల్య 956, శిల్ప 953, గణేష్ కుమార్ 953, గిరిధర్ నాయుడు 947, ధనలక్ష్మి 945, నాగ మల్లికా 931, సతీష్ రాఘవన్ 913, రంజిత్ నాయక్ 910 ఈ విధంగా సీనియర్ ఇంటర్ విభాగంలో 900 మార్కులకు పైబడి 31 మంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు.

కళాశాల కరస్పాండెంట్ ఎం శివశంకర్ విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా విజ్ఞాన్, సాయి విజ్ఞాన్ కళాశాలల ప్రిన్సిపాల్ రమాదేవి, తులసీదాస్, కళాశాల బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు. కళాశాల ఆవరణలో సంబరాలు జరుపుకున్నారు.

## హనుమాన్ విజయాత్ర భారీ బైక్ ర్యాలీ






తాడిపత్రి మేజర్ న్యూస్: హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం తాడిపత్రి పట్టణంలో హిందూ ఐక్యత బైక్ ర్యాలీ నిర్వహించారు. ట్రాక్టర్ నందు ఆంజనేయ స్వామి విగ్రహం, రాముల వారి విగ్రహాన్ని ఏర్పాటుచేసి రంగురంగుల పుష్పాలతో అలంకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి రెడ్డి, శివశక్తి వ్యవస్థాపకులు సుగ్గన కరుణాకర్, తరియానంద సరస్వతి స్వామీజీ పాల్గొన్నారు. ఈ ర్యాలీని పట్టణంలోని ఎల్లనూరు రోడ్డు చౌడమ్మ దేవస్థానం నుండి పోలీస్ స్టేషన్ సర్కిల్, అశోక్ పిల్లర్ సర్కిల్ మీదుగా గాంధీ కట్ట వరకు నిర్వహించారు. హిందువులంతా పెద్ద ఎత్తున వేల సంఖ్యలో పాల్గొన్నారు. కాషాయ జెండాలు పట్టుకుని 'జై బోలో హనుమాన్‌కి, జైశ్రీ రాం' అంటూ భక్తుల ఆధ్యాత్మిక నినాదాలు, యువత ఉత్సాహంతో నిర్వహించారు.వేడుకల్లో భాగంగా నిర్వహించే శోభాయాత్రలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేకంగా పికెటింగ్ ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రాంతాల్లో శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ముందస్తు జాగ్రత్తలుకున్నారు.ఈ కార్యక్రమంలో విశ్వవిందుపరిషత్ నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, హిందువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

